APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 22-11-2024 | సంపుటి : 15 | సంచిక : 137 | పేజీలు : 12 | వెల : 5/-



టిటిడి ఛైర్మన్ బి.ఆర్. నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.



రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ధనసరి అనసూయ సీతక్క స్వాగతం పలికారు.



## పటాన్‌చెరు కాంగ్రెస్‌లో రగడ

- ఇరు వర్గాల మధ్య కోల్డ్ వార్
- గాంధీభవన్‌కి చేరిన శ్రీనివాస్ గౌడ్, మహిపాల్ రెడ్డి జగడం
- పార్టీని డ్యామేజ్ చేసేందుకే గూడెం కాంగ్రెస్‌లోకి! : శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు కాంగ్రెస్‌లో రగడ మొదలైంది. కొంతకాలంగా నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మధ్య కోల్డ్ వార్ నడుస్తుంది. ఈ పంచాయితీ గాంధీ భవన్‌కి చేరింది. 2లో



## ప్రణాళికలు కాదు, జనం ప్రాణాలు ముఖ్యం..

ఒక దేశపు సంపద ఖనిజాలు కాదు, నదులు కాదు, అరణ్యాలు కాదు, కలలు ఖనిజాలతో చేసిన యువకులు మన దేశ భవిష్యత్తుకు నావికులు అని చెప్పిన మన పెద్దల మాటల ఆర్థానికి అద్దం పడుతున్నారు మాయ రమేష్ నేతృత్వంలో ఆదిలాబాద్ జిల్లా జెనసేన నాయకులు.. 2లో

# రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్



- రాజకీయ వ్యూహం పక్కా ప్లాన్
- కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డినే ఎక్కువ టార్గెట్
- కాంగ్రెస్ పార్టీని రేవంత్ నాశనం చేస్తున్నారని రాహుల్ కు ఫిర్యాదు
- గాంధీభవన్‌లో గాడ్సే రేవంత్ అన్న కేటీఆర్
- హైకమాండ్ వద్ద బలహీనపరిస్తే ఆటోమేటిక్‌గా రాష్ట్రంలో బలహీనం

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
బీఆర్ఎస్ రాజకీయ వ్యూహం పక్కా ప్లాన్ ప్రకారం వెళ్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డినే ఎక్కువ టార్గెట్ చేస్తోంది. ఒక్కో సారి కాంగ్రెస్ పార్టీని రేవంత్ నాశనం చేస్తున్నారని రాహుల్ కు చెబుతున్నారు కేటీఆర్. గాంధీభవన్ లో గాడ్సేఅని గాడ్సేశిష్యుడు రేవంత్ అని తాజాగా కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ప్రత్యేకంగా బలహీనం చేయాల్సిన పని లేదు.రేవంత్ ను బలహీనం చేస్తే చాలనిబీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి తగ్గించగలిగితే ఆయన పని ఐపోయినట్లేనని తమ పనిసులువు అవుతుందని అనుకుంటున్నారు. కేసీఆర్‌కు ఎదురు లేదు అనుకున్న రోజుల్లో ఆయనకు పోటీగా ఉన్న నేత దరిదాపుల్లో లేరు. అయితే కింది స్థాయి నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి పదేళ్లలోనే సీన్ మార్చేశారు. కేసీఆర్ కు తానే ధీటైన నేత అని నిరూపించారు.దీంతోప్రజలు ఆయన వైపుమొగ్గారు.కేసీఆర్ బదులు సీఎం పీఠం అయన ఎక్కారు. ఒక వేళ రేవంత్ కాకపోతే కాంగ్రెస్ పార్టీకి కేసీఆర్ కు ధీటైననేత ఎవరూ లేరన్న అభిప్రాయం ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి అదే కారణమని 2023 లో గెలవటానికి కేసీఆర్ ధీటైన నాయకత్వం ఉండటమే కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రేవంత్ రెడ్డి ఇంకా యాభైల్లోనే ఉన్న నాయకుడు. ఆయన ఇప్పుడు సీఎంగా స్థిరపడి పోతే తెలంగాణలో ఆయనకు మించిన లీడర్ ఉండరు. ఈవిషయం రాజకీయాల్లో పండిపోయిన బీఆర్ఎస్ నేతలకు తెలియనిది కాదు. ప్రస్తుతానికి రేవంత్ కు ఉన్న పవర్ హైకమాండ్ వద్ద ఉన్న పలుకుబడితో ముడిపడి ఉంది. ఆయనను హైకమాండ్ వద్ద బలహీనపరిస్తే ఆటోమేటిక్ గా తెలంగాణలోనూ బలహీనం అవుతారని అప్పుడు కాంగ్రెస్ కూ దిక్కుండదని బీఆర్ఎస్ పెద్దలు ఆలోచిస్తున్నారు. అందుకే ఏకపక్షంగా రేవంత్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు.ఆయనతో పాటు కొడంగల్ నియోజకవర్గాన్ని సోదరుని తరపున చూసుకుంటున్న రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డిపైనా ఆరోపణలు చేస్తున్నారు. ఆయన కుటుంబసభ్యులపై పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. విషయం ఉన్నా లేకపోయినా దర్యాప్తు

మిగతా 2వ పేజీలో...



# దేశ రాజధానిగా హైదరాబాద్?

## మెజార్టీ నెటిజన్ల అభిప్రాయం

- ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ
- హైదరాబాద్ కాకుండా నాగ్‌పూర్ చెన్నై పేర్లు కూడా తెరపైకి
- చెన్నైకి వరద ముప్పు, బెంగుళూరులో ట్రాఫిక్ సమస్యలు



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కాంగ్రెస్ ఎంపీశశిథరూర్ వ్యాఖ్యలతో మళ్లీ తెరపైకి ఢిల్లీవాయు కాలుష్యం ఢిల్లీవాయు కాలుష్యపరాకాష్ఠకు చేరుకోవడంతో నెట్టింట చర్చ సరిహద్దుల్లోకాకుండానడిబొడ్డు లోఉండటం రక్షణపరంగా సురక్షితం భూకంపాల జోన్‌లో లేకపోవడం, అంబేద్కర్ ప్రతిపాదించడం ప్లస్ పాయింట్లుగా అభిప్రాయం దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండాలనే చర్చ అప్పుడప్పుడు తెరపైకి రావడం కొత్తేమి కాదు. రెండో రాజధానిగా కాకుండా ఈసారి ఏకంగా దేశ రాజధానిగా హైదరాబాద్ ఉండటం అన్ని విధాలుగా యోగ్యదాయకమని తాజాగా మరోసారి చర్చకు వచ్చింది. ఈసారి ఈ చర్చకు కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర బింధువు కావడం విశేషం. దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్య కారకాలు ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న నేపథ్యంలో ఢిల్లీ ఇంకా దేశ రాజధానిగా కొనసాగడం అవసరమా? అని కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ తాజాగా ట్వీట్ చేశారు.ప్రపంచంలో రెండవ అత్యంత కలుషిత నగరమైన ఢాకా కంటే ఢిల్లీలో పరిస్థితి ఐదు ఎక్కువ. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారింది. ఇక్కడ ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. నవంబర్ నుంచి జనవరి మధ్య ఈ నగరం నివాస యోగ్యం కాదు. ఇలాంటి పరిణామాల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా కొనసాగించాలా?' అని శశి థరూర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలే ప్రస్తుతం నెట్టింట దేశ రాజధానిపై చర్చకు దారితీసింది. ఢిల్లీ కాకుండా దేశ రాజధానిగా ఏది ఉంటే బాగుంటుందన్న చర్చ జోరుగా సాగుతుండగా మెజార్టీ నెటిజన్లు హైదరాబాద్ అయితే బాగుంటుందని పలు కారణాలు చూపుతూ మొగ్గు చూపుతున్నారు.

**హైదరాబాద్ ఎందుకు యోగ్యకరం..**
దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండాలన్న చర్చ స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే వచ్చింది. ఈ ప్రతిపాదనను రాజ్యాంగ నిర్మాత

మిగతా 2వ పేజీలో...

# రేవంత్‌పై చర్యలు తీసుకుంటారా?

- రాహుల్ ఏం చెప్పారు?
- అదానీపై అమెరికాలో బిలియన్ డాలర్ల లంచం అభియోగం.
- తెలంగాణ సీఎం అదానీసంస్థతో ఇటీవల ఒప్పందం
- ఓ మహిళా జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు రాహుల్ సంచలన సమాధానం
- అదానీతోపాటు ఎవరున్నా వారిని కూడా అరెస్టు చేయాలి



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
అదానీ గ్రూప్ చైర్మన్ గౌతం అదానీపై అమెరికాలోబిలియన్ డాలర్ల లంచం మోసానికి పాల్పడ్డారన్న అభియోగం తో కేసు నమోదైంది. అదానీతో పాటు ఆయన సమీప బంధువు సాగర్ అదానీతో పాటు మరో ఏడుగురిని నిందితులుగా చేర్చారు. 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం వచ్చే సోలార్ పవర్ సరఫరా కాంట్రాక్టుల కోసం భారత అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్ల లంచాలు చెల్లించినట్లు అధికారులు గుర్తించారు. అలాగే అదానీ గ్రీన్ ఎనర్జీలో కూడా అక్రమ మార్గాల ద్వారా రుణాలు, బాండ్లను సేకరించినట్లు న్యాయవాదులు తెలిపారు. అదానీ సంపద 69.8 బిలియన్ డాలర్లు. ఈ అంశం ఇప్పుడు దేశ వ్యాప్తంగా దుమారం చెలరేగుతోంది. ఇదే అంశంపై ఢిల్లీలో కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీ మీడియా సమావేశం ఏర్పాటుచేశారు.అదానీ అక్రమాలను దేశవ్యాప్తంగా ఎండగడతామన్నారు. వెంటనే

మిగతా 2వ పేజీలో...

# కాంగ్రెస్ నామినేటెడ్ పోస్టులపై టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

- ప్రతిపక్ష బీఆర్ఎస్,బీజేపీలు కాంగ్రెస్ పార్టీపై విపరీత దుష్ప్రచారం
- ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టేలా ప్రజల్లోకి వెళ్లాలి
- పార్టీ కోసం పని చేసిన అందరికీ పదవులు ఇవ్వడానికి ప్రయత్నం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ అన్ని విధాలుగా కృషి చేయాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో అద్భుతమైన పాలన అందించిందని దేశంలో ఏ రాష్ట్రం చేయలేనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మనం చేసి చూపించామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేని అనేక పనులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందన్నారు. గురువారం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో గాంధీభవన్ లో పీసీసీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు,సీనియర్ నాయకులు కార్యవర్గ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రజా పాలన ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు. నియోజక వర్గాలలో సంబరాలు, రాష్ట్రంలో జరుగుతున్న కులగణనపై చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై

మిగతా 2వ పేజీలో...



# ఆసుపత్రి నిర్మాణం చారిత్రాత్మక ఘట్టం

- రూ.300 కోట్ల ఆసుపత్రి మూడు రాష్ట్రాల ప్రజలకు మేలు : శ్రీధర్ బాబు..
- 7వేలకు పైగా నర్స్‌పోస్టుల భర్తీ, మండలానికి రెండు అంబులెన్స్‌లు : దామోదర
- మొండికి, ధైర్యానికి, సంక్షేమానికి, నిబద్ధతకు పర్యాయపదం పిఎస్ఆర్

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఐ.టీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. మంచిర్యాల నియోజకవర్గ శ్యాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అధ్యక్షురాలు సురేఖ దంపతులు సభ అధ్యక్షత వహించారు. కుమురం భీం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వాప్రసాద్ రావ్ వేదిక మీదికి రావాలంటూ ప్రేమ్ సాగర్ ఆహ్వానించడంతో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒక్కసారిగా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మూడు వందల కోట్ల రూపాయల ఆసుపత్రి తెలంగాణ, మహారాష్ట్ర,

మిగతా 2వ పేజీలో...



## బాబోయ్ చలి పులి

2లో




# పటాన్‌చెరు కాంగ్రెస్‌లో రగడ

- ఇరు వర్గాల మధ్య కోల్డ్ వార్
- గాంధీభవన్‌కి చేరిన శ్రీనివాస్ గౌడ్,మహిపాల్ రెడ్డి జగడం
- పార్టీని డ్యామేజ్ చేసేందుకే గూడెం కాంగ్రెస్ లోకి! : శ్రీనివాస్ గౌడ్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
పటాన్ చెరు కాంగ్రెస్‌లో రగడ మొదలైంది. కొంతకాలంగా నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మధ్య కోల్డ్ వార్ నడుస్తుంది. ఈ పంచాయితీ గాంధీ భవన్‌కి చేరింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో కేసులను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన మమ్మల్ని పక్కన పెడుతున్నారని కాటా శ్రీనివాస్ గౌడ్ అధినాయకుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారికి పదవులు ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు. మహిపాల్ రెడ్డి తన సన్నిహితులకే పదవులు ఇస్తున్నాడని వాపోయారు. కానీ ఇప్పుడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాత్రికి రాత్రి తన మనుషులకు పోస్టింగ్ లు ఇప్పించుకుంటున్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారికే తిరిగి పోస్టింగ్ లు ఇప్పించాడు గూడెం. అసలు కాంగ్రెస్ పార్టీ ని డ్యామేజ్ చేయడానికే గూడెం బీఆర్ఎస్ నుండి వచ్చాడు అని కాటా శ్రీను అన్నారు.

# ప్రణాళికలు కాదు, జనం ప్రాణాలు ముఖ్యం..

**ఒక దేశపు సంపద ఖనిజాలు కాదు, నదులు కాదు, అరణ్యాలు కాదు, కలలు ఖనిజాలతో చేసిన యువకులు మన దేశ భవిష్యత్తుకు నావికులు అని చెప్పిన మన పెద్దల మాటల అర్థానికి అద్దం పడుతున్నారు మాయ రమేష్ నేతృత్వంలో ఆదిలాబాద్ జిల్లా జెనసేన నాయకులు..**



**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీలో అభివృద్ధి పేరిట జరుగుతున్న పనుల్లో అవినీతి అక్రమాలపై జెనసేన నాయకులు ధ్వజమెత్తారు. మున్సిపాలిటీలో జరుగుతున్న రహదారులు కాలువల నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యాని వారికి పలుమార్లు గుర్తు చేస్తూ గత మూడు రోజులుగా వినతిపత్రాలను అందజేశారు నాయకులు మాయ రమేష్, అసది సురేష్, యాదగిరి ప్రసాద్, సిరికొండ సతీష్, బోనగిరి కిరణ్, మహేందర్ లు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాయ రమేష్ మాట్లాడుతూ మందమర్రి మున్సిపాలిటీలో జరుగుతున్న రహదారులు డ్రైన్ ల నిర్మాణంలో కానరాని నాణ్యత ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. వర్క్ ఆర్డర్ లో పెరుకున్నట్లుగా పనులు జరగడం లేదని నిర్మాణాలకు ఉపయోగించాల్సిన గోదావరి నది ఇసుకకు బదులుగా నాణ్యత లేని నకిలీ వాగులోని ఇసుక వాడుతున్నారని అన్నారు. నాణ్యత ప్రమాణాలు లేకుండా చేస్తున్న పనుల పై అధికారులకు వినతిపత్రాన్ని అందిస్తే



నామమాత్రంగా మూడు లారీల గోదావరి ఇసుకను ప్రదర్శన నిమిత్తం పని స్థలంలో పోసి వాగు ఇసుకను వాడుతున్నారని మండిపడ్డారు. 80 లక్షల రూపాయల రహదారికి వాడుతున్న వాగు ఇసుకను వెంటనే నిలిపివేయాలని కోరిన బేస్ యొక్క 40ఎమ్.ఎమ్ కంకర్ కు వాడుతున్నారని చెప్పుతూ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. పనులను నిత్యం పరివేక్షణ చేయాల్సిన ఇంజనీర్ అధికారుల స్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగులైన పారిశుద్ధ్య కార్మికులను పెట్టి గుతాదారులకు అన్నివిధాలా సహకారిస్తున్నారని స్పష్టం చేశారు. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే ఇంజనీర్ స్థాయి అధికారులు మూడు రోజులు మాత్రమే మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్నట్లు మరో మూడు రోజులు ఇతర మున్సిపాలిటీలో విధులు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. స్థానిక బస్టాండ్ నుంచి నిర్మాణం పూర్తికాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు నూతనంగా డ్రైన్ నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని శంకుస్థాపన కూడా జరిగిందని గుర్తుచేశారు. డ్రైన్ నిర్మాణం కోసం అధికారుల చేపట్టిన ప్రణాళికలతో వాహనదారులు, ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని





డ్రైన్ నిర్మాణం కోసం రహదారికి అనుకొని ఉన్న స్థలం ఆక్రమించుకోవడం పెను ప్రమాదాలకు ప్రతీక అన్నారు. అత్యంత ప్రమాదకరమైన కోల్ బెల్ట్ రహదారి విషయంలో చెన్నూరు శ్యాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు జోక్యం చేసుకొని కనీస నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# దేశ రాజధానిగా హైదరాబాద్?

**మొదటిపేజీ తరువాయి..**
బిఆర్ అంబేద్కర్ స్వయంగా తెరపైకి తీసుకవచ్చారు. తన థాట్స్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్ అనే పుస్తకంలో హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలని అంబేద్కర్ ప్రతిపాదించారు. దీనికి కొన్ని బలమైన కారణాలను కూడా ఆయన చూపారు. భారత దేశానికి శత్రు దేశాలైన పాకిస్తాన్, చైనా సరిహద్దులకు హైదరాబాద్ నగరం సుదూరంగా ఉండటం దేశ భద్రతాపరంగా అనువైన ప్రాంతమని ఆయన పేర్కొన్నారు. అలాగైతే హైదరాబాద్ నగరం అన్ని సీజన్లకు అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ అంశం రాష్ట్ర విభజన సందర్భంగా చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో ఎత్తైన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరైన అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ ఆ సందర్భంగా హైదరాబాద్‌ను రెండో రాజధానిగా అంబేద్కర్ ప్రతిపాదించిన విషయాన్ని ఆయన గుర్తు చేసినప్పుడు కూడా ఈ చర్చ జరిగింది. అనంతరం మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావు కూడా ఎప్పటికైనా హైదరాబాద్ దేశానికి రెండో రాజధానిగా అవుతుందన్న నమ్మకం తనకు ఉందంటూ ప్రకటన కూడా చేశారు. ఇలా అడపాదడపా హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలన్న చర్చ ఎల్లప్పటికీ లైవ్‌గా కొనసాగుతూనే వస్తోంది. కాంగ్రెస్ నేత శశిథరూర్ ఏకంగా దేశరాజధాని గా ఢిల్లీని ఇంకా కొనసాగించాలా? అని చర్చకు తెరతీయడంతో ఈసారి హైదరాబాద్ రెండో రాజధానిగా కాకుండా ఏకంగా దేశ రాజధానిగా చేస్తేబాగుంటుందని మెజార్టీ నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**సుముఖంగా లేని రాజకీయ పార్టీలు...**
తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత పదేండ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కానీ, హైదరాబాద్ బేసుడ్ ఎంఐఎం పార్టీ హైదరాబాద్‌ను రెండో రాజధాని గా చేయాలన్న ప్రతిపాదన పట్ల సముఖంగా లేవు. ఒకవేళ అదే జరిగితే హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతం అవుతుందని, అప్పుడు హైదరాబాద్ పూర్తిగా కేంద్రం ఆధీనంలోకి వెళ్తుందని, అప్పుడు ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న వంటి ఇబ్బందులే వస్తాయని తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలు జంకుతున్నాయి. కాగా ఈ సారి చర్చకు తెరదీసింది కాంగ్రెస్ నాయకుడు శశి థరూర్ కావడంతో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ నాయకులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

**నాగ్‌పూర్ చెన్నై పేర్లు కూడా తెరపైకి...**
ఇలా ఉండగా హైదరాబాద్ కాకుండా దేశ రాజధానిగా నాగ్‌పూర్, చెన్నై, బెంగళూర్‌ను చేయాలని కొందరు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం లో ఉండటంతో ఆర్‌ఆర్‌ఎస్‌కు హెడ్ క్వార్టర్ అయిన నాగపూర్‌ను రాజధానిని చేయాలని బీజేపీ అనుకూల నెటిజన్లు సూచిస్తున్నారు. మరి కొందరు చెన్నై అయితే బాగుంటుందని,కొందరు బెంగుళూర్ బాగుంటుందని సూచిస్తున్నారు. అయితే చెన్నైకి వరద ముప్పు, బెంగుళూరులో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని, ఇవేవి లేని హైదరాబాద్ అయితే అన్నివిధాల అనుకూలమని మెజార్టీ నెటిజన్లుమొగ్గుచూపుతున్న పరిస్థితి నెలకొంది.

# రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్

**మొదటిపేజీ తరువాయి..**
సంస్థలకు ఫిర్యాదులు చేసి ఏదో జరుగుతోందన్న అభిప్రాయం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ వ్యూహం రేవంత్ రెడ్డి కి అర్థమైపోయి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీని కాదని తనను టార్గెట్ చేస్తున్నారని తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టాలనుకుంటున్నట్లు ఆయనకుసులువుగా నేఅర్థమైపోయి ఉంటుంది. అందుకే వరంగల్ సభలో రేవంత్ కేసీఆర్ పై తీవ్రంగా విరుచుకుపడ్డారు.తాను బీఆర్ఎస్ ను తొక్కకుంటూ వచ్చానని మరోసారి మొలకెత్తనీయనని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. అంటే తెలంగాణరాజకీయం రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా మారడం ఖాయంగా కనిపిస్తోందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# రేవంత్‌పై చర్యలు తీసుకుంటారా?

**మొదటిపేజీ తరువాయి..**
అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కుట్రలో ఎవరున్నా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. అయితే ఈ సందర్భంగా ఓ మహిళా జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు రాహుల్ సంచలన సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే కాంగ్రెస్ పాలిత కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్రాలు వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో అదానీ సంస్థతో ఒప్పందాలు చేసుకున్నాయి దీనిపై కూడా విచారణ జరగాలా? అని మహిళా జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు తప్పకుండా విచారణ జరగాలి అదానీని అరెస్టు చేయాలి.ఇతరులు ఎవరున్నా వారిని కూడా అరెస్టు చేయాలని రాహుల్ సమాధానం ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు కీలకంగా మారాయి. రాహుల్ వ్యాఖ్యలను బట్టి రేవంత్‌పై త్వరలో చర్యలు తీసుకుంటారా? అన్న చర్చ జరుగుతోంది.

# బాబోయ్ చలి పులి

- అడ్వైజరీ జారీ చేసిన హెల్త్ డిపార్ట్‌మెంట్.
- ఒకవైపు మంచు మరోవైపు చలితో ఉక్కిరిబిక్కిరి
- మునుపెన్నడూ లేనివిధంగా కనిష్ట ఉష్ణోగ్రతలు
- వయస్సు పైబడినవారు రక్తం గడ్డకట్టే సమస్యలు అధికం
- చలికాలంలో తప్పక తీసుకోవాల్సిన ఆహారాలుచెప్పిన న్యూట్రిషనిస్ట్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఒకవైపు మంచు మరోవైపు చలితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు తెలంగాణ రాష్ట్రాల ప్రజలు. మునుపెన్నడూ లేనివిధంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో చలి మరింత పెరగనుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాతావరణపరిస్థితుల్లో మార్పుల దృష్ట్యా ప్రస్తుత సీజన్ లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం గురించి తెలంగాణ ఆరోగ్యశాఖ హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. తీవ్రమైన చలితో హైపోథెర్మియా తో పాటు ఇమ్మర్షన్, పెర్నియో వంటి వ్యాధులు వచ్చే అవకాశముంది. సరిపడా నీరు, పౌష్టికాహారం తీసుకోవాలి. గర్భిణీలు,చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులు ఉన్నవారు ప్రస్తుత సీజన్ లో అతి జాగ్రత్తగా ఉండాలని వైద్యారోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసింది. జలుబు, ఫ్లూ, ముక్కునుంచి నీళ్లు కారటం వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలని సూచించారు. విటమిన్ సీ ఉండే ఆహారాలను అధికంగా తీసుకోవాలి. చలి తీవ్రత దృష్ట్యా ఇంట్లో కర్రలు కాల్చడం వంటి చేయవద్దని హెచ్చరించింది. దీని వల్ల కార్బన్ మోనాక్సైడ్ ప్రభావంతో అనారోగ్య సమస్యలు వస్తాయి. తెలంగాణలో చలి తీవ్రత పెరుగుతోంది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు తగ్గిపోతున్నాయి. రానున్న రోజుల్లో మరింత తగ్గే అవకాశముంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వం హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. కోల్డ్ వేవ్ నేపథ్యంలో పబ్లిక్ హెల్త్ అడ్వైజరీ జారీ చేశారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**వయస్సు పైబడినవారిలో సమస్యలు అధికం..**
ప్రస్తుతం వాతావరణ మార్పుల కారణంగా వైద్యులు పలు సలహాలు ఇస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులున్న వారు జాగ్రత్తగా ఉండటం తప్పనిసరి అని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా 60



సంవత్సరాలు పైబడిన వారిలో రక్తనాళాలు కుచించుకుపోవటం తో పాటు, రక్తం గడ్డ కట్టే సమస్యలు ఈ కాలంలో అధికంగా ఉంటాయని చెబుతున్నారు.సంవత్సరానికి ఒకసారైనా బాడీ చెకప్ చేసుకోవాలని అదీ ముఖ్యంగా చలికాలంలో తప్పని సరి అని సూచిస్తున్నారు.

**చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**
చలికాలంలో ఉదయం సూర్యుడి రాక కాస్త ఆలస్యమవుతుంది. పగటి కాలం తగ్గుతుంది. వాతావరణం చల్లగా మారిపోతోంది. చలితీవ్రత అధికంగా ఉంటుంది.ఈ కారణాలతో చలికాలంలో శరీరంలో ఎనర్జీ లెవెల్స్ తక్కువగా ఉన్నట్టు అనిపిస్తుంది. యాక్టివ్?నెస్ బాగా తగ్గుతుంది. ఉదయాన్నే శరీరం బద్ధకంగా అనిపిస్తుంది. అయితే, కాలంతో పాటు వచ్చే ఈ సవాళ్లను పోషకాలు ఉండే ఆహారంతో ఎదుర్కోవచ్చు. కొన్ని రకాల ఆహారాలు తప్పక తీసుకోవడం వల్ల శరీరం చురుగ్గా మారతుంది. రోగ నిరోధక శక్తి మెరుగవుతుంది. అలా చలికాలంలో తప్పక తినాల్సిన ఆహారాలు ఏవో చెప్పిన ప్రముఖ న్యూట్రిషనిస్ట్.

**ఫోలెట్, విటమిన్ బీ పెంచగలిగే ఆకుకూరలు**
ఫీల్‌గుడ్ న్యూట్రోట్రాన్స్‌మిటర్ సెరోటిన్ ఉత్పత్తిని శరీరంలో ఫోలెట్, విటమిన్ బీ పెంచగలవు. పాలకూర, కేల్ లాంటి ఆకుకూరల్లో ఈ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాల వల్ల శరీరం బద్ధకం అనిపించడం తగ్గుతుంది. వీటిలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. దీంతో రోగ నిరోధక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. ఆక్సిడేటివ్ ఒత్తిడి ప్రభావాన్ని ఇవి తగ్గించగలవు.

**నారింజ, చీనీ, నిమ్మ లాంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సీ అధికం.**
నారింజ, చీనీ, నిమ్మ లాంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సీ ఎక్కువగా ఉంటుంది. రోగ నిరోధక శక్తి వ్యవస్థ మెరుగ్గా పని చేసేందుకు విటమిన్ సీ ఎంతగానో తోడ్పడుతుంది. సిట్రస్ పండ్లలో యాంటీబ్యాక్టీరియల్ గుణాలు కూడా ఎక్కువగా ఉంటాయి. చలికాలంలో సీజనల్ ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని ఇవి రక్షిస్తాయి. జీర్ణాన్ని కూడా మెరుగుపరుస్తాయి.

**ఒమేగా-3 యాసిడ్స్ కోసం ఫ్యాటీ చేపలు.**
సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ లాంటి ఫ్యాటీ చేపల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు మెదడుపనితీరును చురుగ్గా మారుస్తాయి. మూడ్?ను చురుగ్గా చేస్తాయి.ఆందోళన, డిప్రెసివ్ డిజార్డర్ లక్షణాలను ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ తగ్గిస్తాయి. ఈ చేపలను వారంలో మూడుసార్లు తీసుకుంటే ఇమ్యూనిట్ పవర్ పెరుగుతుంది.

**పులియబెట్టిన ఫుడ్స్ తో ఆరోగ్యకరమైన మెక్రోబయోమ్‌లు**
పెరుగు, యగర్ట్, కెఫిర్, కిమ్చి లాంటి పులియబెట్టిన ఆహారాలు పేగుల్లో ఆరోగ్యకరమైన మెక్రోబయోమ్?లను మెరుగుపరుసాయి.ఈ ప్రోబయోటిక్ ఫుడ్స్ తినడం వల్ల కడుపు మెరుగ్గా ఉండి శరీరం బరువుగా ఫీల్ అవదు. చురుకైన మూడ్ ఉంటుంది. శారీరక ఆరోగ్యాన్ని ఈ ఫర్మెంటెడ్ ఫుడ్స్ మెరుగుపరుస్తాయి.

**వాల్‌నట్స్,బాదం,గుమ్మడి గింజలు నట్స్,మెగ్నిషియం మెండు**
సీడ్స్‌లో మెగ్నిషియం మెండుగా ఉంటుంది. శరీరంలో ఒత్తిడిని, ఆందోళన తగ్గేందుకు ఇది తోడ్పడుతుంది. శరీరంలో తేలిగ్గా ఉండేలా, రిలాక్స్ అయినట్టుగా ఉండేలా మెగ్నిషియం చేయగలదు. చలికాలంలో బద్ధకం ఫీలింగ్ పోవాలంటే ఇవి చాలా ముఖ్యం. స్నాక్స్‌గా నట్స్, సీడ్స్ తీసుకుంటే మూడ్ చాలా మెరుగవుతుంది.

**దుంప కూరగాయల్లో ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు.**
బీట్?రూట్, క్యారెట్లు, బంగాళదుంపలు లాంటి దుంప కూరగాయల్లో ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని బాగా అందిస్తాయి. రోజంతా శరీరం నిస్సారం కాకుండా చేయగలవు. ఇవి తీసుకుంటే బ్లడ్ షుగర్ లెవెల్స్ కూడా అదుపులో ఉంటాయి. ఒత్తిడి తగ్గుతుంది. పోషకాలను కూడా శరీరానికి బాగా అందిస్తాయి.



# ఆసుపత్రి నిర్మాణం చారిత్రాత్మక ఘట్టం

**మొదటిపేజీ తరువాయి..**
ఛత్తీస్‌గఢ్ మూడు రాష్ట్రాల ప్రజలకు మేలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రేమ్ సాగర్ రావ్ ఉదయం ఏడు గంటలకె తమతో చర్చించేందుకు వస్తారని నిధులు అభివృద్ధి విషయంలో పట్టుదలతో పనిచేపించుకుంటున్నారని అన్నారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ సభ అధ్యక్షుడు మొండికి, ధైర్యానికి, సంక్షేమానికి, నిబద్ధతకు పర్యాయపదం ప్రేమ్ సాగర్ రావ్ పి.ఎస్.ఆర్ అని అన్నారు. చాలా ఏళ్ల తర్వాత ఈ ప్రాంతానికి రావడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంతానికి ప్రత్యేకమైన చరిత్ర ఉందని అన్నారు. పచ్చని చెట్లు అటవీ ప్రాంతం, గంగమ్మ ప్రవహించే ప్రాంతం, బొగ్గు గనులు, తిరుగుబాటు, మొండి ధైర్యం ఈ ప్రాంతానికి పెట్టింది పేరు అని అన్నారు. మొదటి దశలో యాభై కోట్ల రూపాయలు, రెండోవ దశలో మూడు వందల కోట్ల రూపాయలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 650 పడకలతో ఆసుపత్రి మాత్రమే కాకుండా డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని ఉమ్మడి జిల్లాతో పాటుగా మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల వారికి ఆసుపత్రి మేలు చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతానికి విద్య వైద్యం కావాలని అభద్రతా లేకుండా ప్రజల ఉండాలని అందుకోసం పట్టుదలతో ప్రేమ్ సాగర్ రావ్ కొట్లాడి నిధులు జిల్లాకు తీసుకవచ్చారని అన్నారు. జిల్లాలో మరో ఇరవై సబ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు, అలాగే పిహెచ్ సి లను అధునాతన సౌకర్యాలతో అభివృద్ధి చేయనున్నట్లు, ముప్పై మంది ఆశ ఉద్యోగులను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటికే 7వేలకు పైగా నర్స్ పోస్టుల భర్తీ చేసినట్లు, ప్రతి మండలానికి రెండు అంబులెన్స్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో పీఎస్ఆర్ అభిమానులు సభ సమావేశానికి రావడానికి ముందే అంచనా వేసిన రామగుండం కమిషనర్ శ్రీనివాస్, మంచిర్యాల డిసిపి భాస్కర్ లు అవసరమైన చర్యలు తీసుకున్నారు. ఇద్దరు మంత్రుల రాకతో జిల్లా మొత్తం నిఘా నీడలోకి చేరింది.

# కాంగ్రెస్ నామినేటెడ్ పోస్టులపై టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి..**
డిస్కషన్ చేశారు.

**ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి...**
ప్రభుత్వంపై ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నాయని వాటిని తిప్పికొట్టేలా తగిన విధంగా కాంగ్రెస్ ప్రచారం ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ఇన్నాళ్లు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను పూర్తిగా అవగాహన చేసుకొని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు , ఫ్రీ కరెంట్, రూ.500 కే గ్యాస్, 50 వేల ఉద్యోగ నియామకాలుతో పాటు కాంగ్రెస్ చేసిన కార్యక్రమాల ఘనతను ఇంటింటికి ప్రతి కార్యకర్త తీసుకువెళ్లాలన్నారు. ఇప్పటికే అనేక మందికి కార్పొరేషన్ పదవులు,డీసీసీ అధ్యక్ష, అనుబంధ సంఘాలచైర్మన్ పదవులు ఇచ్చినట్లు ఇంకా చాలా పదవులు ఇవ్వాల్సి ఉందన్నారు. పార్టీ కోసం పని చేసిన అందరికీ పదవులు ఇవ్వడానికి ప్రయత్నం చేసున్నామన్నారు.



Printec, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLICATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/01957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త



తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం
22-11-2024


## షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుంది : డా" చిలక అనిల్

బ్యూరో ఇన్చార్జి(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త



దేశంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు,ఎర్రగొండపాలెం సమన్వయకర్త డాక్టర్ చిలక అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఎర్రగొండపాలెం సమన్వయకర్తగా డాక్టర్ చిలక అనిల్ కుమార్ పేరు ప్రకటన తదుపరి గురువారం నాడు మొదటిసారిగా ఎర్రగొండపాలెంకు విచ్చేసిన అనంతరం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల్లో ప్రజల తీర్పును స్వాగతిస్తున్నామని,దక్షిణాదిలో బీజేపీ ప్రభావం లేదని,రానున్న రోజుల్లో హిందీ రాష్ట్రాల్లో మోదీ హవాకు రాహుల్గాంధీ అడ్డుకట్టు వేస్తారన్నారు.అవినీతిలో కూరుకుపోయిన రీజనల్ పార్టీలతో బీజేపీ మిలాకత్ అయి పోటీ చేస్తుందని,రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బుద్ధి చెబుతుందన్నారు.కేంద్రంలోను,రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని.. అప్పుడే ప్రత్యేక హెూదా వస్తుందన్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరు హాజరు కాకపోవడం గమనార్హం.

## కర్నూలు జిల్లా నీటి ప్రాజెక్టుల వేగవంతమైన అభివృద్ధి కోసం చొరవ





కర్నూలు జిల్లా నీలిగిరి వార్త (21 నవంబర్)

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కర్నూలు జిల్లా నుంచి వచ్చినఎమ్మెల్యేలు గౌరి చరిత , డాక్టర్ పార్థసారథి బొగ్గుల దస్తగిరి జయసూర్య అందరూ కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిశాం. కర్నూలు జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులు హంద్రీ-నీవా సూజల స్రవంతి ప్రాజెక్ట్ను వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం గురించి కోరారు. జిల్లాలోని ప్రతి రైతుకు నీరందించడమే మా ముఖ్య లక్ష్యంకర్నూలు జిల్లాలోని నీటి సమస్యల పరిష్కారం, సాగు నీటి అవసరాలు ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక నిధుల కేటాయింపునకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మీ ఆశీర్వాదంతో , కర్నూలు జిల్లా త్వరలోనే నీటి ప్రాజెక్టుల అభివృద్ధిలో ముందుకు సాగుతుంది.ఇది టీడీపీ ప్రభుత్వ విధానాల్లో రైతులకు, ప్రజలకు ఉన్న నిబద్ధతకు నిదర్శనం.

## కొండా మురళీధర్ రావు ఆత్మీయ పరామర్శ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పరకాల మండలంలోని కామారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సీపతి చేరాలు అనారోగ్యం కారణంతో బుధవారం మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గురువారం కామారెడ్డి పల్లి లోని వారి స్వగృహానికి వెళ్లి, వారి పార్టీవ దేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. తక్షణ సాయంగా రూ. 25000/ ఆర్థిక సహాయం అందజేసారు. వారి కుటుంబానికి కొండా దంపతుల సహకారం ఎల్లవేళలా వుంటుందని భరోసానిచ్చారు.

## మేయర్ను కలిసిన బల్దియా సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల నూతనంగా ఎన్నికైన బల్దియా వరంగల్ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గురువారం నగర మేయర్ గుండు సుధారాణి ని బల్దియా ప్రధాన కార్యాలయం లో మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు.
వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడం లో కృషి చేసిన మేయర్ కు కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశార. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టర్లు మేయర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మేయర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పూజారి శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు సుధాకర్ ఉపాధ్యక్షులు మేకల రమేష్ దూకుడు సోమయ్య సిలువేరు కోటేశ్వర్ బొంత సోమయ్య ఓర్పు ఎల్లయ్య ఓర్పు మల్లయ్య చీఫ్ అడ్వైజర్ గోల్కొండ సాంబయ్య జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి రాజేందర్ కోశాధికారి మధుసూదన్ ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ నరసింహుడు పై అగ్రకులాల దాడి

### ఇంతవరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయలేకపోవడం కర్నూలు జిల్లా ఎస్పీ నిర్లక్ష్యమే

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (21 నవంబర్)

జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల నాయకులు ఎర్రకోట మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామానికి చెందిన మాదిగ నరసింహుడు పై మాదిగ నరసింహుడు గువ్వల దొడ్డి రోడ్డుకు ఎకర పొలంలోన కంది పంట వేసుకోవడం జరిగినది. అదేరోజు సాయంత్రం ఐదున్నర గంటల సమయమున ఎర్రకోట గ్రామానికి చెందిన కురువ చంద్రశేఖర్ కురవ మాణిక్లమ్మలు పొట్టేలు ఆవులను అక్రమంగా కంది పంటకులోకి వదిలేసి మేపి పంట ను నాశనం చేస్తే ఇదేమిటని మాదిగ నరసింహుడు ప్రశ్నిస్తే మాకే ఎదురు చెప్తావని కురువ మాణిక్యమ్మ కురువ చంద్రశేఖర్ కింద వేసి అంగీచించి, చెవికి, ప్రక్కటెముకలు, కుడి భుజంకు కాలుకు పిడిగుద్దులతో గుద్ది దాడి చేయడం జరిగింది. బాధితుడు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆయన పైన చాలా నిర్లక్ష్యం చూపితే జై భీమ్ ఎమ్మార్పీఎస్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ తెలుసుకొని ఆసుపత్రి సిబ్బందితో గట్టిగా మాట్లాడి, చికిత్స పొందుతున్న బాధితుడు పరామర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాడి జరిగి మూడు రోజులు కావస్తున్న ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్ లోన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాలేకపోవడం కేవలం జిల్లా ఎస్పీ నిర్లక్ష్యమే కారణమని మాట్లాడడం జరిగింది. 48 గంటల్లో దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ పంపించ లేకపోతే జై భీమ్ ఎమ్మార్పీఎస్ నుంచి భారీ ఎత్తున రాస్తోరాక,ధర్నాలు చేపడతామని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై



భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల అధ్యక్షుడు శవాల బుజ్జిబాబు జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప జై భీమ్ ఎంఆర్పిఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు జై భీమ్ ఎంఆర్పిఎస్ నందవరం మండలం కన్వీనర్ పరంపోగు సురేష్,జై భీమ్ ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు బాధితురాలు భార్య ఏమిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డేడికేషన్ కమిషన్ చైర్మన్కు వినతి పత్రం

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త .

గురువారం హన్మకొండ కలెక్టరేట్ కు వచ్చిన బీసీ డేడికేషన్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వర్ రావును బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్టంలో ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు కేంద్రంలో అనేక ప్రభుత్వాలు మారినా, బీసీ సంఘాలు ఎన్నో నిరసనలు, ధర్నాలు చేసిన కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన పైన స్పందించలేదని, తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కామారెడ్డి మీటింగ్ లో ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఈ రాష్టంలో బీసీ కులగణన చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని బీసీ కులాలు, అన్ని బీసీ సంఘాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందని, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ కులగణన పూర్తి అయ్యిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు



ఇవ్వాలని, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం వారికి వాటా కేటాయించాలని కోరారు. ఈడబ్ల్యుసి రిజర్వేషన్లను తొలగించాలని, చట్టసభలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ కు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కర్నె రవీందర్, సాగర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఇమినైజేషన్ శిక్షణ కార్యక్రమం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ అధ్యక్షతలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో నేడు వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు, సవరించిన సార్వత్రిక ఇమినైజేషన్ పై శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ నూతనంగా సవరించిన రొటీన్ ఇమినైజేషన్ లో వ్యాక్సిన్ ఇచ్చే రూట్స్ , డోసుల కొత్త వివరాల గురించి, వ్యాక్సిన్ నిలువల గురించి, కొత్తగా వచ్చిన యూవిన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ నిలువల కోసం ఉపయోగించే ఈ- విన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ ఇచ్చే ప్రదేశాలు ఎలా ఎంచుకోవడం ఒక మైక్రో ఆక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడం ఎలానో వివరించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవల గురించి వివరించే హ్యాండ్ బుక్స్ రిలీజ్ చేయడం జరిగినది. స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురహరి ,డాక్టర్



అతుల్, డాక్టర్ జోత్న్న ,డేవిడ్లు ఈ సవరించిన రోటిని ఇమినైజేషన్ పైన పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించినారు .ఈ కొత్త విధానము త్వరలో అమలు చేస్తామని జిల్లా ఇమ్యెనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ వివరించినారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ ,డాక్టర్ మోహన్ సింగ్, స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురారి ,డాక్టర్ అతుల్, డాక్టర్ జ్యోత్న్న ,డేవిడ్ వరంగల్ హనుమకొండ జిల్లాల వైద్యాధికారులు, సూపర్వైజర్స్, డెమో అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల భద్రత, రక్షణకూ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతున్న కాంగ్రెస్ రాష్ట్ర సర్కారు, భద్రత, రక్షణకూ అధిక ప్రాధాన్యమిస్తున్నదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం ఖిలా వరంగల్, మామునూరు పోలీసు శిక్షణ కళాశాలలో ట్రెయినీ మహిళా సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి మంత్రి సీతక్క తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ... తెలంగాణ ఉమ్మడి 10 జిల్లాల నుంచి మొత్తం 1,148 మంది మహిళా కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి చేసుకుని విధులకు హాజరవుతున్న సందర్భంగా వారికి ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో.. ఆ ప్రాంతం బాగుపడుతుంది అని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ శాఖలో ఎన్నో సంస్కరణలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల భద్రతకు షీటీంలు ఉన్నాయని, అన్ని జిల్లాల్లోను ప్రత్యేకంగా మహిళా పోలీస్ స్టేషన్లు అందుబాటులో ఉన్నాయని వాటి ద్వార మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ రోజు కానిస్టేబుళ్ల పరేడ్ ఎంతో కనుకల విందుగా ఉందని



అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గానే కాదు ఒక డాక్టర్ గా మహిళా కానిస్టేబుళ్ల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఫిజికల్ గా మెంటల్ గా ఫిట్ గా ఉండాలని సూచించారు. ఒక మగాడు చదువుకుంటే అతడు మాత్రమే బాగుపడతాడు ఒక మహిళ చదువుకుంటే కుటుంబం బాగుపడుతుంది అనేది అక్షరాల నిజమన్నారు. విధి నిర్వహణలో చిన్నారులు, వృద్ధులు ముఖ్యంగా మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ, ప్రేమను కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీపీ ఈస్ట్ జోన్ రవీందర్, పీటీసీ ప్రిన్సిపల్ పూజ ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం ఓరుగల్లు శ్రీ భద్రకాళి అమ్మవారిని బిజీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు ఐఎఎస్ బీసీ కమిషన్ సెక్రెటరీ సైదులు ఐ ఎఫ్ ఎస్, డిప్యూటీ డైరెక్టర్ రమేష్ జిల్లా అధికారులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారి అద్దంకి విజయకుమార్ అర్చకులు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరము అర్చకులు వేద పండితులు ఆశీర్వచనము నిర్వహించి శేష వస్త్రాలు అందజేశారు.

## కాశీ విశ్వేశ్వరుని దర్శించుకున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



గురువారం కార్తిక మాసం సందర్భంగా వరంగల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి భూపాల్ పల్లి జిల్లా శ్రీ కాళేశ్వర స్వామి దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి త్రివేణి సంగమంలో ద్వీపాలు విడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో కాశీ విశ్వేశ్వరుని దర్శించుకోవడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని ఆ స్వామి వారిని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కరువు కాటకాలు లేకుండా రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందు నడవాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఖుర్షీద్ బిర్యానీలో బొద్దింక



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త .

వరంగల్లోని మండి బజార్లోని ఖుర్షీద్ బిర్యానీలో బొద్దింక దొరికింది. 4 సింగిల్ బిర్యానీలను ఆర్డర్ చేశారు. ముందుగా రూ.640 బిల్లు చెల్లించబడింది. అయితే ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ఈ విషాద ఘటన సహించరానిది, హానికరం.దయచేసి అవసరమైన చర్య తీసుకోండి ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పరిశుభ్రమైన పరిశుభ్రమైన ప్రదేశాలలో ఆహారాన్ని అందుబాటులో ఉంచండి.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి సహిత శివపంచాయతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

## పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి దంపతులు





నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 21:

మెదక్ పట్టణం 13 వ వార్డ్ ద్వారకా నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి సహిత శివపంచాయతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం గురువారం కాలనీవాసులు స్థానిక కౌన్సిలర్ సులోచన ప్రభు రెడ్డి,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభయానికి మారుపేరుగా నిలిచే ఆంజనేయస్వామి పట్టణాల్లో,గ్రామ సీమల్లో ఆరాధ్య దైవం అన్నారు. ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో మెదక్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేని ఘనంగా శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మెదక్ మున్సిపల్ కౌన్సిలర్ లు కృష్ణ రెడ్డి,మామిళ్ళ ఆంజనేయులు, ఆర్కే శ్రీనివాస్,జయరాజ్, నాయకులు లింగారెడ్డి, చింతల నర్సింలు,కేవల్ జగదీష్,మోహన్,రాథోడ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన భాదిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డా.మోహన్ నాయక్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 21:

మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని గాజుల వాయి తాండకు చెందిన ముడావత్ జంలి భర్త ధర్మ అనే అనాథ అనారోగ్య సమస్యల తో మరణించిన వార్త తెలుసుకొని డాక్టర్ మోహన్ నాయక్ వచ్చి వారి బాధ్యుల కుటుంబానికి పరామర్శించి జమ్లి యొక్క దహన సంస్కారాల నిమిత్తం 5000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారు ఆదుకున్న తీరు చాలా సంతోషకరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు శ్రీను నాయక్, సురేష్ నాయక్,జి.శ్రీనివాస్ నాయక్,రమేష్ నాయక్, అంబ్రియా నాయక్,గణేష్ నాయక్,నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

## లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 21:

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం తిప్పనగుల్ల గ్రామంలో బొమ్మ శివమల్లు 48 సంవత్సరాలు కొద్ది రోజుల క్రితం చెరువులో పడి ప్రమాదవశాత్తు మృతి చెందాడనీ తెలియగానే ఈ సందర్భంగా గురువారం లీలా గ్రూప్ అధినేత డాక్టర్ మోహన్ నాయక్ బాధిత కుటుంబా సభ్యులను పరామర్శించి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రామావత్ రాజు మాలావత్ భాస్కర్,నర్సింలు ఎగొండ,గౌరీ,ఎల్లం,మల్లేశం, సత్తయ్య గౌడ్, షేర్ పల్లి యాదగిరి,గ్రామ ప్రజలతో పాటు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మంచు నగేష్

## అదనపు కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరు ఆంజనేయులు గౌడ్,ప్రధాన కార్యదర్శి గిద్దకింది ప్రవీణ్ కుమార్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 21:

మెదక్ జిల్లా కేంద్రానికి తిరిగి వచ్చిన అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మంచు నగేష్ కి కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించా రు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడు తూ ఇంతకు ముందు మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేసి బదిలీగా వెళ్ళిపోయి తిరిగి మళ్లీ మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యత లు స్వీకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలన్నింటినీ వారికి అందేలా చేయాలని వారు అన్నారు.అలాగే రైతులకు ఇస్తున్నటువంటి బోనస్ అర్హులైన రైతులందరికి అందేలా చూడాలని అదనపు కలెక్టర్ ని కోరారు. అలాగే ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలందరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేసే దిశగా చూడాలని అదనపు కలెక్టర్ ని కోరారు.గత ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మోసం చేసింద న్నారు.కానీ మన కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ అందే దిశగా మన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అభివృద్ధి పనుల కోసం ప్రజలకు తెలిసే విధంగా సభలు ఏర్పాటు చేస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. గత ప్రభుత్వం దోచుకుని దాచుకున్నారు.అదేవిధంగా విధంగా వారి కుటుంబం ఆస్తులను దక్కించు కోవడానికి రాజకీయాల్లోకి వచ్చారు.కానీ ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు అన్నిటిని బిఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజకీయ నాయకులు లక్షల కోట్ల ఆస్తులు సంపాదించుకు న్నారు.కానీ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గిద్ద కింది ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడి రమేష్, భూపతి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# షరీఫ్ పంజాబీ దాబాలో మత్తు పదార్థాలు స్వాధీనం





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: నవంబర్ 21:

మెదక్ జిల్లా మాసాయిపేట 44 జాతీయ రహదారి పక్కన ఉన్న షరీఫ్ పంజాబీ ధాబాపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారం ప్రకారం దాడులు నిర్వహించిన అధికారులకు 128 గ్రాముల మత్తు పదార్థాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.లారీ డ్రైవర్ కు దాబా యజమాని మత్తు పదార్థాలు విక్రయిస్తు న్నారని సమాచారంతో దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపారు.దాబా యజమాని రవీందర్ సింగ్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు తెలిపారు.ఎక్సైజ్ అధికారులు విలేకరులకు తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా అంతాకానిస్తున్నారు. మూడు పువ్వులు ఆరు కాయలుగా మెదక్ జిల్లా రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలోని మండలాల్లో మత్తు పదార్థాలు దొరికితే వాటిని స్థానిక రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలో విలేకరులకు తెలవకుండా గుట్టుచప్పుడు కాకుండా వారికి ఇష్టమున్న విలేకరులను పిలుచుకొని ప్రెస్ మీట్ పెట్టినట్లు రామాయంపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాణి తో పాటు,ఎక్సైజ్ ఎస్ ఐ విజయ్ సిద్ధార్థ గుట్టు చప్పుడు కాకుండా మిగతా విలేకరులకు తెలియకుండా కొందరికి మాత్రమే తెలియజేస్తున్నట్లు మిగతా విలేకరులు తెలియజేశారు.ఇదేమని అడుగుతే మా పరిధి కాదు మెదక్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు.కానీ వారు పట్టుకొని రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో అప్పగించి ప్రెస్ మీట్ పెట్టి కొందరు విలేకరులను మాత్రమే పిలిచి వారికి తెలిపినట్లు కొందరు విలేకరులు తెలిపారు. ఇలా ఈ మత్తు పదార్థాల వ్యాపారం కొన్ని రోజులుగా జరుగుతోందని ఎక్సైజ్ అధికారులకు తెలిసి కూడా నడుస్తున్నట్లు సమాచారం తెలుస్తుంది. ఈ సమాచారం కోసం మెదక్ జిల్లా సూపరిండెంట్ అధికారికి ఫోన్ చేస్తే కూడా స్పందించని జిల్లా అధికారి కూడా ఎక్సైజ్ కార్యాలయంలో ఎలాంటి వారిని పట్టుకున్న వారికి సమాచారం ఇవ్వడం లేదని సుమారు 15 మంది విలేకరులు ఆరోపణలు చేస్తున్నారు.జిల్లా ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఈ విషయంలో పట్టించుకోవాలని రామాయంపేట కోరుతున్నారు.

# మాలల సింహ గర్జనను విజయవంతం చేద్దాం



## వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చౌడాపూర్ బ్యాగరి వెంకటేష్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లాలో వికారాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్నా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు డిసెంబర్ 1వ తారీఖున హైదరాబాద్ ఫేరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన హలో మాల చలో హైదరాబాద్ వాల్ పోస్టర్స్‌ను వికారాబాద్ జిల్లా లోని మాల మహానాడు ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బ్యాగరి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం అత్యధికంగా 30 లక్షల జనాభా మాలలు ఉన్నారని రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్న మాలలను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగి ఉన్నది మాలలే అని మాలల ఆత్మగౌరవం కోసం హక్కుల కోసం లక్షలాది మందితో ఈ యొక్క సభ ఏర్పాటు చేస్తున్నా సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాగంగా జిల్లా సలహాదారులు కె .అనంత రాములు,అధికారి ప్రతినిధి రాములు,ప్రధాన కార్యదర్శి ఎంకే పల్లి శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు బి.రాజు ,కోశాధికారి బి రత్నం ,వసంత్ కుమార్, అంజిలయ్యా రాజేందర్ ,యాదయ్య శివశంకర్. పాల్గొన్నారు.

# 100 సభ్యత్వాలు చేపించిన వారు క్రియాశీల సభ్యత్వం చేసుకోగలరు

## క్రియాశీల సభ్యత్వ అభియాన్ కార్యక్రమం కేశంపేట మండల సభ్యత్వ నమోదు కోకన్వీనర్ కుమ్మరి మహేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎలక్షన్లలో సత్తా చాటుదాం

షాద్ నగర్ నీలగిరి వార్త

కేశంపేట మండలంలోని ప్రతి ఒక్క కార్యకర్త క్రియాశిల సభ్యత్వం నమోదు చేసుకోగలరు. షాద్ నగర్ నియోజకర్గంలో కేశంపేట మండలం అత్యధికంగా సభ్యత్వం చేయించిన మండలం కావడం చాలా సంతోషకరం.100 సభ్యత్వలు చెప్పిచ్చిన ప్రతి కార్యకర్త క్రియా సభ్యత్వం తీసుకోగలరని కోరుతున్నను. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బరిలో నిలిచి పోటీచేయవలసిందిగాకోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీని గానీ బిఆర్ఎస్ పార్టీని గాని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. రెండు పార్టీలు ప్రజలను మోసం చేసి గెలిచిన పార్టీలు. అలాంటి పార్టీలకు భవిష్యత్తులో పుట్టగతులు ఉండవు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అందెబాబాన్న మండలం అధ్యక్షులు రఘు రాం మరియు సభ్యత్వ నమోదు కన్వీనర్లు మోట శ్రీనివాస్ గారు నరేందర్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వోడితల సతీష్ కుమార్





ఎల్కతుర్తి మండల నీలగిరి వార్త ప్రతినిధి

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని డీఎస్ కే గార్డెన్ లో ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకనపెల్లి వీరలింగం ప్రథమ కుమారుడు రాజు రితికల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ వారితో పాటు ఎల్కతుర్తి సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ రైల్వే బోర్డ్ మెంబర్ ఎల్తూరి స్వామి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి ఆటో సాల్మన్ వోడితల యువసేన వ్యవస్థాపకులు గొడిశాల శ్రీకాంత్ (చిట్టి గౌడ్) బి ఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దూకిరే రాజేశ్వరరావు రాజేందర్ సుంకనపల్లి రవీందర్ కోమాకుల శ్రీధర్ బిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ మదర్ హుస్నాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ వి ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ చింతలపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరువాల శివాజీ (సతీష్) బి ఆర్ ఎస్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ బిఆర్ఎస్ యూత్ నాయకులు హింగే సాయి అంబాల సుమన్ డుకిరే రాజేష్ కోమాకుల అజయ్ సుంకనపల్లి రాకేష్ దూకిరే శ్రీకాంత్ తదితరులు వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వికలాంగుల రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మరసం

## బిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బీమరి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 21:

మెదక్ జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేసినటు వంటి వికలాంగులకు మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం తరఫున నిమ్మరసం ఇచ్చి మొదటిరోజు దీక్షను విరమింపజేసిన బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీకాంత్ . ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బీమరి శ్రీనివాస్ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాండు,వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, ఉపాధ్య క్షులు సంజు ప్రధాన కార్యదర్శి భూమయ్య,కార్యవర్గ సభ్యులు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం ఆరువేలరూపాయలు పెంచి వెంటనే మంజూరు చేయాలని,ఉచిత బస్సు ప్రయాణానికి బస్ పాసులు ఇవ్వాలని,ఎలక్ట్రికల్ వాహనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

# మెదక్ సర్వేకు వివరాలు అందజేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 21:



మెదక్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర సాంఘిక, ఆర్థిక కుల గణన సర్వేకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తన వివరాలు నమోదు చేయించా రు. ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి స్వగ్రామం హవేలిఘనపూర్ మండలం కూచన్ పల్లిలో గల తన వ్యవసాయ క్షేత్రానికి ఎన్యుమరేటర్ వెళ్లగా ఎమ్మెల్సీ స్వయంగా కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయించారు. జిల్లాలో ఇప్పటికే 70 శాతం పైగా సర్వే పూర్తయిందనీ వారు ఆయనకు వెల్లడించారు.

# ఆర్థిక సహాయం కోసం సుడిగాలి పర్యటన చేపట్టిన లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 21:



మెదక్ నియోజకవర్గంలో నేడు మధ్యాహ్నం 12 గంటలకు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ మెదక్ కు విచ్చే స్తున్నారు.మెదక్ నుండి రాజ్ పల్లి గ్రామానికి చెందిన చాకలి సక్కుబాయి వెంకటేశం కూతురు జ్యోతి వివాహానికి హాజరై పుస్తె మట్టెలు అందజేస్తారు.అక్కడి నుండి హవేలీ ఘనపూర్ మండలం సర్దన గ్రామానికి చెందిన శివాయిల సిద్దయ్య గుండెపోటుతో మరణించాడు. వారి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తారు.అదే గ్రామానికి చెందిన పోతరాజు సురేష్ బైక్ ఆక్సిడెంట్ లో మరణించాడు. వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తారు. అనంతరం మెదక్ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలోకి,మండల కేంద్రాల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు ఇబ్బందులను తెలుసుకుంటారని యువ నాయకులు శ్రీను నాయక్ తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న మోషన్ హైదారాబాద్ పోల్కే స్కూల్ పై ఫిర్యాదు..

శేరిలింగంపల్లి. నీలగిరి వార్త



చందానగర్‌లో తెలంగాణ పాఠశాల విద్యాబోర్డు నుండి అనుమతులు లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్న మోషన్ హైదరా బాద్ ఫోల్కే స్కూల్ ప్రైవేట్ పాఠశాలపై గురువారం రోజు మండల విద్యాధికారికి ఫిర్యాదు చేసిన బిజెవైఎం రాష్ట్ర నాయకులు రాగిరి సాయిరాం గౌడ్ దీనికి స్పందించిన మండల విద్యాధికారి తక్షణమే నోటీసులు జారీ చేస్తామని తప్పకుండా సదరు పాఠ శాలపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉత్తర్వులకు తిలోదకాలిచ్చి ఇష్ట రీతిన ఫీజులు వసూలు చేస్తే మూల్యం చెల్లించక తప్పదు అని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం

## బూత్ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే వారిని బూత్ అధ్యక్షులుగా నియమించాలి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

లింగంపల్లి డివిజన్, మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రిటర్నింగ్ అధికారి సుభాష్ చందర్ తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగుస్తున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో బూత్ అధ్యక్షుల నియామకం ఉంటుందని ,వారిని ఎన్నుకునే ప్రక్రియా విధానం గురించి వివరించడం జరిగింది, అలాగే బూత్ అధ్యక్షులుగా కార్యకర్తలకు ప్రజలకు ఎవరు అందుబాటులో ఉంటారో అలాంటి వారినీ నియమించాలని కోరినా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ . ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాఘవేంద్రరావు, కో కన్వీనర్ మణి భూషణ్, ఇంఛార్జి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, బాల్ద అశోక్, వసంత్ కుమార్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, కృష్ణ ముదిరాజ్, నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, డివిజన్ నాయకులు, పాల్గొన్నారు.

# మేయర్‌ను కలిసిన బల్దియా సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల నూతనంగా ఎన్నికైన బల్దియా వరంగల్ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గురువారం నగర మేయర్ గుండు సుధారాణి ని బల్దియా ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడం లో కృషి చేసిన మేయర్ కు కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశార. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టర్లు మేయర్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భం గా నూతనం గా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మేయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పూజారి శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు సుధాకర్ ఉపాధ్యక్షులు మేకల రమేష్ దూకుడు సోమయ్య సిలువేరు కోటేశ్వర్ బొంత సోమయ్య ఓర్పు ఎల్లయ్య ఓర్పు మల్లయ్య చీఫ్ అడ్వైజర్ గోల్కొండ సాంబయ్య జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి రాజేందర్ కోశాధికారి మధుసూదన్ ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# "తోరాసిక్ సర్జరీ"ని విజయ వంతం చేసిన "మెడికవర్" హాస్పిటల్ వైద్యులు

## హర్షం వ్యక్తం చేసిన పేషంట్ కుటుంబ సభ్యులు.




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ హంటర్ రోడ్ మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ లో భూపాలపల్లి కి చెందిన ఖలీం ఖాన్ (53) వ్యక్తికి "వాట్స్ " అనేది చాతి ప్రత్యక్షంగా ఊపిరితిత్తులు ప్లూరా చాతి కుహరాన్ని కప్పి ఉంచే పొర ను, ప్రభావితం చేసే వివిధ పరిస్థితులను నిర్ధారించడానికి, చికిత్స చేయడానికి ఉపయోగించే అతి తక్కువ ఇన్వాసివ్ సర్జికల్ టెక్నిక్, (వాట్స్) అనేది ఛాతిలో చిన్న కోతలు చేయడం మరియు పెద్ద కోతలు, లేదా పక్క టెముకల వ్యాప్తి అవసరం లేకుండా శాస్త్ర చికిత్స విధానాలను నిర్వహించడానికి ప్రత్యేకమైన కెమెరా, పరికరాలను ఉపయోగించడం ఈ విధానం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. వీటిలో నొప్పి తగ్గడం, తక్కువ ఆసుపత్రిలో ఉండడం, మరియు వేగంగా కోలుకునే సమయాలు ఉన్నాయి. ఈ సమగ్ర గైడ్ (వాట్స్) ప్రక్రియ యొక్క లోతైన అన్వేషణను అందిస్తుందనీ,ఈ సర్జరీని వీడియో సహాయంతో "తోరాసిక్ సర్జరీ" నీ దిగ్విజయంగా పూర్తి చేశారని ఆసుపత్రి వైద్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో డా. అల్లాడి సృజన్,(కార్డియో తోరాసిక్ వాసిక్లార్ సర్జన్), డా.పూర్ణ చందర్, ఇంటర్నేషనల్ పల్మొనాలజిస్ట్,సెంటర్ హెడ్ నమ్రత మార్కెటింగ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజం మొత్తం మన కుటుంబమే" అని భావించి విధులు నిర్వర్తించాలి

## మల్టీ జోన్-2, ఐ జి పి వి.సత్యనారాయణ, ఐపీఎస్

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి





జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో ఈ రోజు 2024 సంవత్సరం బ్యాచ్ లోని 271 ఏఆర్ ఎస్సీ టి పి సి ఎస్ ల దీక్షాంత్ (పాసింగ్ అవుట్ ) పరేడ్‌ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మల్టీ జోన్ -2, ఐజిపి వి.సత్యనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. రామగుండం నుండి 119 మంది, సిద్దిపేట్ నుండి 60, కొమరం భీమ్- ఆసిఫాబాద్ నుండి 58 మంది మహబూబాబాద్ నుండి 34 మంది మొత్తం 271 మంది ఇట్టి పాసింగ్ ఔట్ పరేడ్ లో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిధి గా డిటిసి ప్రిన్సిపాల్ పివి మురలీధర్ స్వాగతం పలకడం జరిగింది. ఐజిపి పోలీస్ అధికారులతో కలసి దీక్షాంత్ పరేడ్ ప్లటూన్ల వారీగా టర్న్ ఔట్ పరిశీలించడం జరిగింది. తర్వాత డిటిసి ప్రిన్సిపాల్ పివి మురలీధర్ ట్రైనింగ్ వివరాలతో పూర్తి నివేదికను చదివి వినిపించడం జరిగింది. అనంతరం పరేడ్ కమాండర్ ఎల్.సురేశ్ ఐ జి పి కి ఆదేశాలమేరకు పాసింగ్ ఔట్ పరేడ్ "మార్చ్ పాస్ట్" నిర్వహించడం జరిగింది. డిటిసి ప్రిన్సిపాల్ పివి మురలీధర్ దీక్షాంత్ పరేడ్‌లో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి రాజ్యాంగ బద్ధంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవ చేస్తాం అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం వివిధ రంగాలలో విజేతలుగా నిలిచిన ట్రైనీ కానిస్టేబుల్ లకు ముఖ్య అతిధి ఐ జి బి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఇందులో బెస్ట్ ఇండోర్ ఎస్.నాగేందర్, బెస్ట్ ఔట్ డోర్, బెస్ట్ అల్ రౌండర్ గా ఎల్.సురేష్, బెస్ట్ ఫైరర్‌గా ఓ.వినోద్ కుమార్ లకు బహుమతులు ఇవ్వడం జరిగింది.

అనంతరం ఐజిపి మాట్లాడుతూ తెలంగాణ ఊటీగా పేరు పొందిన వికారాబాద్ లోని శిక్షణ కేంద్రంలో విజయవంతంగా ప్రాథమిక శిక్షణ ముగించుకొన్న 271 మంది కానిస్టేబుల్ లకు హర్దిక శుభాకాంక్షలు, పోలీస్ డిపార్ట్మెంట్ లోకి స్వాగతం. శిక్షణలో పాల్గొన్న 271 మంది అభ్యర్థులలో అందరూ కూడ అన్నీ పరీక్షలలో ఉత్తీర్ణులు అవ్వడం జరిగింది. ఎంతో కష్టపడి జిల్లా ఎస్పీ ,కె.నారాయణ రెడ్డి , డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీ ధర్ , వైస్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ,ఇండోర్ ,ఔట్ డోర్ ఫ్యాకల్టీ సభ్యులు విజయవంతగా ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. విధులను చాలా చక్కగా , రాజ్యాంగ బద్ధంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవ చేయాలని, ప్రజల శాంతిభద్రతల కొరకు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల ద్వారా నియమించబడి, అన్నీ అంశాలలో పూర్తిగా శిక్షణ పొంది శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థనే పోలీసు డిపార్ట్మెంట్.

ఇట్టి కార్యక్రమంలో డిటిసి ప్రిన్సిపాల్ పివి మురలీధర్ , జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి , డిటిసి డి ఎస్ పి విజయ్ కుమార్ వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , ఏ ఓ జోతిర్మని , ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు, ఇండోర్, ఔట్ డోర్ ఫ్యాకల్టీ , ట్రైనీ కానిస్టేబుల్ లు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్ నాయకులు, కాలనీ వాసులు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని గచ్చిబౌలి కార్పొరేటర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమస్య చర్యలు తీసుకోవాలని అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు,యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని ,మెరుగుపరచాలని విద్యుత్ సమస్యలను మరియు విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరగా.. కార్పొరేటర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తలెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకు వస్తామని, డ్రైనేజి వ్యవస్థను,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీనివాస్, నరసింహ స్వామి, బాలకృష్ణ, వేంకటేశ్వర రెడ్డి, నారాయణ, కృష్ణ,లాల్ సింగ్,విజయ్,హర్య,మోహన్ బాబు, వెంకటేష్ నాయక్, రాజు, సురేష్,గోపాల కృష్ణ, సత్యనారాయణ రాజు, కళ్యాణ్ నాయక్, రమేష్, హాసన్ భాయ్,ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ విశ్వకర్మ కృతజ్ఞత సభ ఘనంగా నిర్వహించిన విశ్వకర్మలు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి




21-11-24 తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ బహిరంగ విచారణ నిమిత్తం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్ లో ఉన్న కలెక్టర్ కార్యాలయం లో జరిగిన రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ విచారణకు వెళ్లి జాతి ఎదుర్కొంటున్న ,సమస్యలపై మోమోరాండం సమర్పించిన రంగారెడ్డి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ పులిగిళ్ళ శ్రీనివాసా చారి , మేడ్చల్ జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ దేవరకొండ వీరాచారి , వికారాబాద్ జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ,అధ్యక్షులు బ్రహ్మశ్రీ బెజ్జంకి పాండురంగాచారి , రంగారెడ్డి జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శిబి బ్రహ్మశ్రీ పెద్ద కొలిమి బ్రహ్మచారి , మేడ్చల్ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ ఉట్కూరి కిషన్ చారి , రాష్ట్ర సంఘం నాయకులు బ్రహ్మశ్రీ అందోజు దయానందా చారి రాష్ట్ర నాయకులు లింకోజు యాదగిరి ,, వికారాబాద్ జిల్లా సంఘం నాయకులు గన్నోజు గంగాధర్ ,యం.వెంకన్నా చారి కంకణాల ప్రకాష్ చారి ,వి.వెంకటాచారి పాల్గొని తమ వాణి వినిపించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము

డాక్టర్ వేములవాడ మదన్మోహన్ అధ్యక్షులు డాక్టర్ లాలుకోట వెంకటాచారి గౌరవాధ్యక్షులు ,చొల్లేటి కృష్ణమాచార్యులు , ,ప్రధాన కార్యదర్శి రాగిపణి రవీంద్రా చారి, కోశాధికారి,సలహాదారులు, లీగల్ సెల్ నాయకులు తదితర రాష్ట్ర జిల్లా సంఘాల నాయకులు అందరు మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు.

# ఏరియా హాస్పిటల్‌లో నూతనంగా 5 డయాలసిస్ మిషన్స్ ప్రారంభించిన ఎంపీ రఘువీర్,ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## మిర్యాలగూడకి మెడికల్ కళాశాల మంజూరు చేయాలి త్వరలోనే ఏరియా ఆసుపత్రిలో దాతల సహకారంతో 15లక్షలతో మౌలిక వసతుల ఏర్పాటు..ఎంపీ రఘువీర్‌రెడ్డి,ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



నీలగిరి వార్త /నవంబర్ 21/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రస్తుతం ఉన్న 5 డయాలసిస్ మిషన్స్ సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో నూతనంగా 5 డయాలసిస్ మిషన్స్ ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. నల్గొండ ఎంపీ రఘువీర్, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ . ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్‌మాట్లాడుతూ ప్రతీ పేద మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందిం చాలనే లక్ష్యంతో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రినీ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా తీర్చిదిద్దాలని సంకల్పిం చాం అని అన్నారు. హెల్త్ మినిస్టర్ దామోదర రాజ నర్సింహ కోరిన వెంటనే స్పందించి డయాలసిస్ మిషన్స్ కి నిధులు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అతి త్వరలోనే పలువురు దాతల సహకారంతో హాస్పటల్‌లో కావాల్సిన మౌలిక వసతులు అన్నీ ఏర్పాటు చేస్తున్నాము అని అన్నారు. అదే విధంగా జిల్లా ఆసుపత్రికి ధీటుగా మిర్యాలగూడ ఆసు పత్రిని తీర్చిదిద్దేందుకు ఎంపీ కూడా తమ నిధుల నుంచి సహకారం అందించాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి తో మాట్లాడి మిర్యాలగూడలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం లిఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలు పూర్తవగానే స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి హాస్పిటల్ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని అన్నారు. అలానే మిర్యాలగూడలో ఇండస్ట్రీస్ అధికంగా ఉన్నందున ఇక్కడ %జుూ×% హాస్పిటల్‌నీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపరింటెంట్ శ్రీనివాస్ సమరత్, సాప్ మెడికల్ ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ ఖాదర్, జనరల్ మేనేజర్ శివ, క్లస్టర్ మేనేజర్ మహమ్మద్ అఖిల్ పాషా, సెంటర్ ఇంచార్జ్ రాంబాబు, ఎగ్జిక్యూటివ్ సైదమ్మ, స్టాఫ్ అలేఖ్య, పాండు, శిరీష, శోభన్, మణికంఠ, మధు, మంజు, పాల్గొన్నారు.




# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న పి ఏ సి చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



మియాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ రేపు అనగా 22/11/2024 శుక్రవారం నాడు ఉదయం 10:00 ఏ ఎమ్ గంటల నుండి పి ఏ సి చైర్మన్ శేరిలింగంల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులుఉప్పలపాటి శ్రీకాంత్ , జిహెచ్ఎంసి అధికారు లతో కలిసి సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

**ప్రారంభోత్సవ వివరాలు**

1). లిబొల్లారం మెయిన్ రోడ్ నుండి బికే ఎనక్లేవ్, రెడ్డి కాలని , ప్రజా షల్టర్ నుండి మక్త మహబూబ్ పెట్ విలేజ్ వరకు కలిపే లింకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు కావున మియాపూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, ఏరియా కమిటి మెంబర్లు, బూత్ కమిటి మెంబర్లు,పాత్రికేయ మిత్రులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు,అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి చేశారు .

# పోరాటంలోనే కాదు ఆదుకోవడంలో కూడా ముందుంటాం

## మాల మహానాడు నాయకులు



నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధి గోవింద పురంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద కాలుజారి ప్రమాదానికి గురైన రుంజ రాములుకి మాల మహానాడు నాయకులు 25 కేజీల బియ్యం అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో మృతి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా మాల మహానాడు నేత,ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హుజూర్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో మనిషి యొక్క అవసరాలను తీర్చేది తోటి మనిషిని,అని అటువంటి మనిషి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం తోటి మనిషిగా మన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు, యువకులు,పోతుల జ్ఞానయ్య, గొట్టుముక్కల రాములు, దాసరి పున్నయ్య,బొల్లెద్దు అరుణ్,గొబ్బె రాము, ఇట్టిమల్ల వినోద్,కోల్లపూడి ప్రవీణ్, మాడుగుల దశరథ్,పాశం నరసింహారావు, పాశం కోటమ్మ, కందుల వెంకటేశ్వర్లు,గార్ల ప్రసంగి,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అవార్డుల కోసం దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి

నీలగిరి వార్త, సూర్యాపేట:-



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము-2024 సందర్భంగా రాష్ట్ర స్థాయి లో జరిగే అవార్డ్స్ /సన్మాన పురస్కారం కొరకు జిల్లాలో గల దివ్యాంగ సోదర సోదరిమణులు డబ్ల్యు డిఎస్ సి. తెలంగాణకు ఆన్ లైన్ లో దర ఖాస్తు చేసుకోవాలని మహిళా,శిశు,దివ్యాం గుల మరియు వయో వృద్దుల శాఖ, సూర్యా పేట జిల్లా సంక్షేమ అధికారి తెలియజేశారు. జిల్లా కలెక్టర్, సూర్యాపేట ఆదేశాల ప్రకారం ఈ వెబ్ సైట్ నందు దరఖాస్తు ఫారం డౌన్ లోడ్ చేసుకొని ధరఖాస్తు ను డైరెక్టర్, వికలాంగుల సంక్షేమ భవన్, నల్గొండ ఎక్స్ రోడ్, హైదరాబాదు -500036 పంపగలరని తెలిపారు. వచ్చిన ధరఖాస్తు లలో రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటి ద్వారా ఎంపిక అయిన దివ్యాంగులకు/స్వచంద సంస్థ లకు రాష్ట్ర స్థాయి లో హైదరాబాద్ లో జరిగే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము-2024 కార్యక్రమం నాడు అవార్డ్స్ /సన్మాన పురస్కారం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ నవంబర్ 29,2024. ఈ క్రింది విధంగా సన్మాన పురస్కారాలు కేటగిరి వారిగా(వ్యక్తి గత) ఉత్తమ వ్యక్తిగత సామజిక కార్యకర్త (1 మహిళా 1 పురుషుడు) రోల్ మోడల్ (1 మహిళా 1 పురుషుడు) ఉత్తమ ఉద్యోగి- 2(1 మహిళా 1 పురుషుడు) ఉత్తమ స్వీయ ఉద్యోగి- 2(1 మహిళా1 పురుషుడు) ఉత్తమ క్రీడాకారుడు /క్రీడాకారిణి- 2,(1 మహిళా 1 పురుషుడు) క్రియేటివ్ చైల్డ్ క్రియేటివ్ అడల్ట్ ఉత్తమ సంస్థ-ఎన్ జిఓ - 2, ఉత్తమ యజమాని - 1 కావున జిల్లా లోని దివ్యాంగ సోదరి సోదరిమణులు మరియు దివ్యాం గుల కోసం పని చేయుచున్న స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తు చేసుకోవల సిందిగా కె.నరసింహ రావు ,జిల్లా సంక్షేమ అధికారి సూర్యాపేట ఒక ప్రకటనలో తెలిపారు. ఇతరావివరాలకై జిల్లా సంక్షేమ అధికారి,కార్యాలయ- మహిళ, శిశు దివ్యాంగుల వయో వృద్దుల సంక్షేమ శాఖ- కలెక్టరేట్ జి - 1 రూమ్ నందు అన్ని కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరని తెలియజేశారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో వస్త్రాల పంపిణీ , అన్నదాన కార్యక్రమం

**కలకోవ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు పనస శంకర్ లక్ష్మి %డ% ఉప్పుల రవీందర్ రెడ్డి సౌజన్య దంపతులు"**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 21

మునగాల: మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కలకోవా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పనస శంకర్ లక్ష్మి (స్వామి), ఉప్పుల సౌజన్య,రవీందర్ రెడ్డి, దంపతుల ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు,వస్త్రాలు,బెడ్స్, అన్నదానం,కార్యక్రమాన్ని నిర్వహించారు,వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ను సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, చేతుల మీదగా అందజేయడం జరిగింది, మండల మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, తాడువాయి సొసైటీ చైర్మన్ తోగరు సీతారాములు, కాంగ్రెస్ పార్టీ మండలఅధికార ప్రతినిధి వెన్నెపల్లివీరబాబు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలే సామేల్, గన్న నరసింహారావు, షేక్ పాషా, మాజీ సర్పంచ్ సిర్ర శీను, వీరబాబు, ఆశ్రమనిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, జ్యోతి, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "నిరుపేదకుటుంబంలో మెరిసిన ఆణిముత్యం" గ్రూప్- 4 ఉద్యోగానికి ఎంపికైన పనస సతీష్ గౌడ్"



మునగాల:ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 21

మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన పనస సతీష్ గౌడ్ తండ్రి గురవయ్య, వీరిది నిరుపేద కుటుంబం ఇటీవల వెలువడిన గ్రూప్ ఫోర్త్ లో ఉద్యోగం పొందినాడు వీరి తండ్రి పనస గురవయ్య, వృత్తి కల్లుగీత కార్మికుడు, రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం వీరిది తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక,ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినటువంటి ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని,ఉద్యోగంరావడం పట్ల కుటుంబ సభ్యులు ఎంతో సంతోషంగాఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు, ఫలితాలు వెల్లడించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నల్లగొండ జిల్లా ఉత్తమ మెకానిక్ అవార్డు అందుకున్న ఉప్పల శ్రీనివాస్

**అభినందించిన ఆర్ ఎం ,డి ఎం**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ డిపోకు చెందిన మెకానిక్ ఉప్పల శ్రీనివాస్ నల్గొండ జిల్లా ఉత్తమ మెకానిక్ అవార్డును గురువారం అందుకున్నారు ఈ సందర్భంగా ఆయనను ఆర్ఎం శాలువాతో ఘనంగా సన్మానించి షీల్డు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్టీసీకి ఉత్తమ సేవలందించే ఉద్యోగులను సన్మానించుకోవడం జరుగుతుందని తెలిపారు మరిన్ని అవార్డులు దేవరకొండ డిపో ఉద్యోగులు సాధించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,కోశాధికారి కొత్త సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు నీల సంజీవ్ కుమార్, అభినందనలు తెలియజేశారు.

## చందంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహుకరణ

దేవరకొండ నీలగిరి వార్త

హైదరాబాద్ వాస్తవ్యులు గ్రామీని శ్రీనివాస్ రేవతి ల కుమార్తె గ్రామీనీ సుకృత ఆర్థిక సహాయంతో 25 వేల రూపాయల విలువగల వాటర్ ఫిల్టర్ ను చందంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థుల కోసం గురువారం పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని తెలిపారు .ప్రభుత్వ పాఠశాలలో విద్య మెరుగైందని నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యాబో ధన జరుగుతుందని ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరిచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. తాను పేద విద్యార్థులు అభ్యసించే ప్రభుత్వ పాఠశాలకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందంపేట ఎంఈఓ చందర్ నాయక్, సామ్య నాయక్, పిఆర్టియు అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆలంపల్లి పద్మశ్రీ ,జోసెఫ్ చౌదరి, విజయ్ ,పంతులాల్, పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ హైవే పై ప్రాణాలు పోతున్న పట్టించుకోరా...?

**మునగాల ఆస్పత్రి బస్ షెల్టర్ వద్ద ఉన్న సన్న కంకర తొలగించడంలో ఎందుకు నిర్లక్ష్యం... మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు"**





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 21

మునగాల:ఎన్ హెచ్ ఎ ఐ తో పాటుసంబంధిత కాంటాక్ట్ సంస్థ స్పందించకుంటే ప్రజలతో పెద్ద ఎత్తునఆందోళన, మునగాల 65వ నెంబర్ జాతీయరహదారిపై,మునగాల మండలకేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా రోడ్డుపై ఉన్న సన్న కంకర్ను తొలగించడంలో ఎన్ హెచ్.ఎ.ఐ. తో పాటు జిఎంఆర్ సంస్థ నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామాజిక సేవ కార్యకర్త గంధం సైదులు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గత కొన్ని నెలల నుంచి హాస్పిటల్ ఎదురుగా కోదాడ వైపు వెళ్లే రోడ్డుపై స్టాపర్స్ దగ్గర సన్న కంకర కుప్పలు కుప్పలుగా ఉండటంతో అటుగా వెళ్లే టూ వీలర్స్ తో పాటు భారీ వాహనాలు సైతం ప్రమాదాలకు గురవుతున్నాయిఅన్నారు. ప్రమాదాలు జరగకుండా ఏర్పాటుచేసిన స్టాపర్స్ ను ముందే గ్రహిస్తున్న వాహనదారులు తమ వాహనాలకు బ్రేక్ వేసిన సమయంలో అట్టి సన్న కంకర జారడంతో ప్రమాదాలకు గురవుతున్నారు.గతంలో ఇదే ప్రదేశంలో ఓ ప్రైవేటు బస్సు జారిపోయి పక్కనే ఉన్న ఒక ఇంట్లోకి దూసుకు పోయిందన్నారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు.ఆతర్వాత ద్విచక్ర వాహనదారులు కార్లు జారిపోయి ఎంతో మంది క్షత గాత్రులైతున్నప్పటికీ సంబంధిత ఆఫీసర్లు కనీసం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రతిరోజు రహదారిపై పెట్రోలింగ్ చేసే జిఎంఆర్ సిబ్బంది అట్టి ప్రమాదాలకు కారణం అవుతున్న కంకర ను గుర్తించి తొలగించక పోవడం తగదన్నారు. గురువారం ఒక్కరోజే నాలుగు ద్విచక్ర వాహనాలు జారిపడటంతో బైక్ పై ఉన్న వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు అన్నారు. ఈ రకంగా ఇంకా ఎంతమంది ప్రమాదాలకు గురై చనిపోయేవాలో వారే తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిపై ఉన్న సన్న కంకరను తొలగించాలని వారు కోరారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలి

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి**





నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట హుజూర్ నగర్ మున్సిపల్ వర్కర్స్ కి రెండు నెలలు దాటి మూడవ నెల పూర్తి కావస్తున్నా ఇంతవరకు వేతనం వారి అకౌంట్లో పడకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు.కార్మికుల బకాయి వేతనాలు తక్షణమే ఇప్పించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ని కోరారు. శీతల రోషపతి హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ ను గురువారం కలిసిన అనంతరం కార్మికులతో కలిసి మాట్లాడుతూ గత నెలలో దసరా,దీపావళి పండుగలకు అధిక వడ్డీలతో అప్పులు చేసి పండుగ చేసుకున్న కార్మికులని ఆదుకోవాలని,గత రెండు సంవత్సరాలుగా బట్టలు,పిఆర్ బకాయిలు ఇవ్వాలని, అర్హులైన మున్సిపల్ కార్మికులకు డబల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మేరీగ దుర్గారావు, చంద్రకళ,కుమారి,గోపి,కాశీం,కాస్తాల సైదులు, వెంకటరమణ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రెవెన్యూ గ్రామానికి ఆదర్శ రైతు ఎంపిక

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుని కలిసిన వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

గురువారం నాడు సచివాలయంలో మంత్రి తుమ్మలను కలిసి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఆదర్శ రైతు ఉండేలా ప్రతిపాదన చేసింది కమీషన్. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం, రైతు సంక్షేమం విషయంలో అనేకమైన మార్పులకు చేర్పులకు శ్రీకారం చుట్టింది. రైతులకు ఆర్థిక సాయం అందిస్తూనే వ్యవసాయంలో పెనుమార్పులు తీసుకొచ్చి రైతు ఆదాయం పెంచడానికి వ్యవసాయ విధానంలో మార్పు తేవడానికి రాష్ట్ర సర్కార్, సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ ను ఏర్పాటు చేశారు. కమీషన్ తొలి సమావేశంలోనే రెవెన్యూ గ్రామం ప్రాతిపదికగా వెయ్యి ఎకరాలకు ఒక ఆదర్శ రైతు ఉండాలనే కమీషన్ అభిప్రాయపడింది. ఇప్పటికే కమీషన్ ఆదర్శ రైతు నియామకం, విధివిధానాలు, ముసాయిదా ప్రతిపాదన అంశాలను రూపొందించింది. గురువారం నాడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సచివాలయంలో కలిసిన వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమీషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, సభ్యులు ఎం.భవానీ రెడ్డి, గడుగు గంగాధర్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, కేవీ నర్సింహారెడ్డి.. ఆదర్శ రైతు విషయంపై ప్రతిపాదనను అందజేశారు.

## సయ్యద్ ఏజాస్ ఆకస్మిక మరణం కుటుంబానికి తీరని లోటు

**దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని చిన్న దర్గా ముతవల్లి సయ్యద్ ఏజాస్ ఆకస్మిక మరణం కుటుంబానికి తీరని లోటు అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం భౌతికాయనికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతరం ఏజాస్ కుటుంబ సబ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఏజాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు మహ్మద్ ఖాదర్ బాబా, మహ్మద్ అఫ్రోజ్,బిఆర్ఎస్ కొండమల్లెపల్లి యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసిరామ్,మహ్మద్ బాబా, తదితరులు ఉన్నారు.

## ఏఆర్ కానిస్టేబుల్ శిక్షణ పూర్తి చేసుకున్న నందిపాటి శ్రీహరి



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 21

మునగాల: మునగాల మండల పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన నందిపాటి శ్రీహరి, ఏఆర్ కానిస్టేబుల్ శిక్షణ పూర్తిచేసుకుని, సిటీ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటుచేసిన పాస్ అవుట్ పరేడ్ కార్యక్రమం పూర్తి చేసుకున్న సందర్భంగా, నిరుపేద కుటుంబం నందిపాటి శ్రీహరి, వారి తల్లిదండ్రులు వ్యవసాయకూలీ పనులకు వెళ్లేవారు, నందిపాటి శ్రీను, సైదమ్మ,ల కుమారుని కలిసి పాస్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో, పాల్గొన్న తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా ఉందనివారు మా శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా చాలా సంతోషంగా ఉందని అన్నారు, శ్రీహరి చిన్నతనం నుండి గురుకుల భువనగిరి రెసిడెన్షియల్లో చదువుకొని ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకొని అతను ఎంబిబిఎస్ కావాలని ఉన్న ప్రయత్నానికి ఏఆర్ కా నిస్టేబుల్గా శిక్షణ ఎ ప్రా రి చేసుకున్నాడు, అతనిని గ్రామానికి చెందిన పలువురు గ్రామపెద్దలు %డ% యూత్ అభినందనలు తెలిపారు.

## నిశ్చితార్థ తాంబూలం శుభకార్యానికి హాజరైన మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 21

మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన మందపల్లి రామారావు,సరిత గారి కుమారుని నిశ్చితార్థతాంబూలం, శుభకార్యానికి మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య,హాజరై వధూవరులను ఆశీర్వదించారు, ఈకార్యక్రమం ఖమ్మం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి టెంపుల్ మరియు ఫంక్షన్ హాల్ నందు, జరిగిన ఈ కార్యక్రమానికి హాజరవటం జరిగింది.

## సర్వే డేటా ఎంట్రీ ప్రాసెస్‌ని పరిశీలించిన ఆర్డిఓ సూర్యనారాయణ





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 21

మునగాల: మండల కేంద్రంలో,కోదాడ రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ సోషియో ఎకనామిక్ సర్వే డేటా ఎంట్రీ ప్రాసెస్ ను,తహసిల్దార్ కార్యాలయం, మరియు ఎంపీడీవో కార్యాలయంలలో, పరిశీలించి ఎనిమరేటర్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జాగ్రత్తగా డాటా ఎంట్రీ చేయాలని ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో, తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రామపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖా అధ్యక్షుడిగా కీత రమేష్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 21



మునగాల: మండలపరిధిలోని వెంకటరామపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా కీత రమేష్ ను ఎన్నుకున్నట్లు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా కీత రమేష్ మాట్లాడుతూ, వెంకట్రామపురం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం శ్రమిస్తూ రాబోయే స్థానికఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలియజేశారు, నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షుడిగా నియమించిన మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, మండల అధికారప్రతినిధి వేనేపల్లి వీరబాబు, మండలం ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు ఐ. ఎన్.టి.యు.సి. మండల నాయకులు గంగుల హరిబాబు మరియు వెంకటరామపురం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆకాశ దీపోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో గురువారం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ కార్తీక దీపం చూసిన వారికి వెలిగించిన వారికి పుణ్యప్రాప్తి జరుగునని ఆయన తెలిపారు . అన్ని పాపాలకు కార్తీక మాసంలో చేసే పూజలు పాపపరహారానికి శ్రీకారం చుట్టాయని తెలిపారు.కార్తీక మాసం శుక్రవారం దేవాలయంలో దీపారాధన అత్యంత వైభవంగా భక్తుల నిర్వహించామని తెలిపారు. ప్రతినిత్యం ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వనం జగదీశ్వర్ మాకం చంద్రమౌళి, మునిని అంజన్, , పున్న వెంకటేష్ నేత ఆలయ ప్రధాన అర్చకులు రవి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జన్మదిన వేడుకలు

### ఆశీర్వచనాలు అందించి చిరంజీవిని ఆశీర్వదించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్టు అధ్యక్షులు నాగేశ్వరరావు



దేవరకొండ పట్టణానికి చెందిన జెల్లా ఆంజనేయులు శ్రీలత దంపతుల కుమార్తె జాన్వి పుట్టినరోజు పురస్కరించుకొని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం గురుస్వామి ఆలయ ట్రస్టు అధ్యక్షులు పెండెంకారు నాగేశ్వరరావు స్వామి ఆశీస్సులతో ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించినట్లు జల్లా ఆంజనేయులు తెలిపారు. పరమ పవిత్రమైన అయ్యప్ప స్వామి సాక్షిగా దేవాలయంలో జన్మదినాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. జన్మదినాలు వివాహ వార్షికోత్సవాలు దేవాలయంలో స్వామివారి ఆశీస్సులతో దేవాలయంలో జరుపుకుంటున్నారని గురుస్వామి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవిని ఆశీర్వదించి ఆశీర్వచనాలు అందించారు.

## ఘనంగా హనుమాన్ పూజలు

### స్వామివారికి నైవేద్యం సమర్పిస్తున్న కుంభం శ్రీనివాస్ గౌడ్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని తుల్జమ్మ కుంటలో ప్రాంగణంలో కొలువైన శ్రీ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి మాలాధారణ గావించిన భక్తులు మాసాంతం పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం దేవరకొండ పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కుంభం శ్రీనివాస్ గౌడ్ స్వామివారికి నైవేద్యాన్ని స్వాములతో కలిసి సమర్పించారు. ఈ సందర్భంగా కుంభం శ్రీనివాస్ గౌడ్ స్వామి మాట్లాడుతూ దేవాలయం ధోని ఆంజనేయస్వామి కోరిన కోరికలు తీర్చే దేవాలయంగా ప్రసిద్ధి ఎక్కిందని ఆయన తెలిపారు. దేవాలయాలను సందర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో కోర్ర సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల మరియు టీచర్స్ ఓటరు నమోదు కార్యక్రమం ఈ నెల 23 నుండి డిసెంబర్ 9 వరకు జరుగును. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో వేములవాడ అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించినారు ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల మరియు టీచర్స్ ఓటరు నమోదు కార్యక్రమం మళ్లీ ఈనెల 23 నుండి డిసెంబర్ నెల 9 వ తేది వరకు ఉండునని ఆర్డీఓ తెలిపారు. అర్హులైన పట్టభద్రులు మరియు టీచర్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటరు నమోదు చేయించుకోవాలని ఆర్డీఓ కోరారు.ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు చేసుకున్న వారి జాబితా ఈ నెల 23 న ప్రకటించబడునన్నారు.స్పెషల్ సమ్మరీ రివిజన్ డిసెంబర్ 26 వరకు ఓటరు నమోదు కార్యక్రమం యధావిధిగా జరుగునన్నారు ఫామ్ 6,7,8 ల ద్వార ఓటరుగా నమోదు చేర్పులు మార్పులు చేసుకోవచ్చునన్నారు.ఇట్టి సమావేశము నకు రాజకీయపార్టీల ప్రతినిధులు నిత్యానందరావు కాంగ్రెస్ పోలాస నరేందర్ బిఆర్ఎస్ పిన్నింటి హన్మాండ్లు బిజెపి రామస్వామి గౌడ్ టిడిపి పార్టీల నేతలతో పాటుగా వేములవాడ మండల తహశీల్దార్ మహేష్ కుమార్ మరియు ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి







జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన పర్యవేక్షకుడు సంజీవ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ సింహాచారి.వేములవాడ రాజన్న ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది 02 శనివారం నవంబర్ నుండి తేది 01 ఆదివారం డిసెంబర్ వరకు సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా గురువారం రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో పర్యవేక్షకుడు సంజీవ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ సింహాచారిలు జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రాంభించారు ఈ నేపథ్యంలోరాజన్న దేవాలయ భజనబృందం వెంపటి సంతోష్ కుమార్ మొగిలి సత్యనారాయణ రాజమల్లయ్య చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సామూహిక కార్తీక దీపోత్సవం

రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంను సుహాసినీలచే సా 6:00 గంల నుండి రాత్రి 8:00 గ%శీ% ల వరకు నిర్వహించారు.

## సభను సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

### : పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో బుధవారం రోజున వేములవాడలో జరిగిన సభకు తెలంగాణ ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా సభను విజయవంతం చేసిన ప్రజలకు మరియు పాత్రికేయ మిత్రులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. వేములవాడ నియోజకవర్గానికి 1000 కోట్ల నిధులను కేటాయించడం ఈ వేములవాడ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు పది సంవత్సరాల్లో చేయని పనులు పది నెలల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని వారన్నారు ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినటువంటి ప్రతి ఒక్క పనిని తూచా తప్పకుండా నెరవేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి వేములవాడ పట్టణ ప్రజల తరఫున రాజన్న భక్తుల తరఫున వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్ నాయకులు చిలుక రమేష్ కూరగాయల కొమురయ్య అన్నారం శ్రీనివాస్ పులి రాంబాబు గౌడ్ అబ్దుల్ రజాక్ తంగేళ్ల గణేష్ తోట రాజు వస్తాది కృష్ణ ఖమ్మం గణేష్ తోట లహరి కుతాటి రాజేశం కొక్కుల రాజు నాగుల మహేష్ పోతుగంటి వెంకన్న మత్రిపల్లి రాజు తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్లో సహా చట్టం 2005 పైన అవగాహన



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ హై స్కూల్ లో సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ గాంధీ గారు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఏ సలీం పాల్గొని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం 2005 మరియు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు కొత్త చట్టాల గురించి %దీమీా, దీమీూ, దీూా% కూడా అవగాహన కల్పించారు, అలాగే ఈ సందర్భంగా ఈక శ్రీనివాస్రావు న్యాయవాది మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 దరఖాస్తు విధానాన్ని మొదటి అప్పీళ్లు రెండవ అపీల్ విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెగ్గేల రాజు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అనేది ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు ఈ సందర్భంగా వారు కూడా సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కల్పించారు. అలాగే లింగమయ్య కామారెడ్డి జిల్లా సలహాదారులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శకత జవాబుకు దారిదనం కలిగి ఉండాలని తెలియజేశారు.. ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు మరియు సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా సలహాదారులు షేక్ మదర్ భాష, సిహెచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు..

## సీఎం రేవంత్ రెడ్డిది అభివృద్ధి పర్యటన కాదు ఇది అబద్ధాల పర్యటనలా ఉంది

### బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నాడు సోనియాగాంధీ బలిదేవత ఇప్పుడు సోనియమ్మ తల్లి ఎలా అయింది సీఎం చెప్పాలి గోదావరి నీళ్లు తెచ్చి రాజన్న కాళ్లు కడిగింది కేసీఆర్ మధ్య మానేరు జలాశయాన్ని పూర్తి చేసింది కేసీఆర్ మీ నిర్వాకంతో ఏండ్లకు ఏండ్లు పనులు పెండింగ్లో నిలిచిపోయాయి దేవుని మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తాను మాట ఇచ్చావు పాపాలను కడుక్కోవడానికి సిఎం దేవాలయాల పర్యటనలు కాళేశ్వరం మీద మాట్లాడే అర్హత ముఖ్యమంత్రికి లేదు మా ప్రభుత్వం హయాంలోనే కాళేశ్వరం నీళ్లు హైదరాబాద్ కు తరలించే ప్రణాళికలు సిద్ధం చేశారు మల్లన్న సాగర్ ఎవరు కట్టారు కొండమ్మ పోచమ్మ సాగర్ ఎవరు కట్టారు కెసిఆర్ ముందుచూపుతో కట్టిన ప్రాజెక్టులతో ఇవాళ గోదావరి నీళ్లు హైదరాబాదుకు తరలిస్తానని అంటున్నావు నీవు చేసింది ఏం లేదు మందికి పుట్టిన బిడ్డ మా బిడ్డ అని ముద్దాడడం తప్ప మరొకటి లేదు 50వేల ఉద్యోగాలు ఇచ్చానని పచ్చి అబద్ధాలు ఆడాడు నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చారు ఇప్పుడు నియామకాలు చేపట్టారు చెప్పాలి అని తెలిపారు కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థం మాధవి రాజు ఏనుగు మనోహర్ రెడ్డి తీగల రవీంద్ర గౌడ్ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిదులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడి పంపిణీ చేసిన డిటీవో



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నూతనంగా డీఎస్సీ 2024 ద్వారా నియామకమైన ఉపాధ్యాయుల వేతనాలను 10వ తేదీ నుండి చెల్లించే విధంగా పిఆర్టియు రాష్ట్ర శాఖ ప్రాతినిధ్యం మేరకు క్లారిఫికేషన్ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ వారు రాష్ట్ర ఫైనాన్స్ శాఖను సంప్రదించడమైనది. ఇట్టి విషయంలో సంబంధిత అధికారులు త్వరలో ఉత్తర్వులు ఇవ్వనున్నారు. కావున అక్టోబర్ నెల వేతనాల సప్లమెంటరీ బిల్లుల సమర్పణ తేదీని 25 నవంబర్ తేదీ వరకు పొడిగించడానికి అలాగే నవంబర్ నెల వేతన బిల్లులను ఈ నెల ఆఖరి వరకు సమర్పించే విధంగా వెసులుబాటను కల్పించి నూతన ఉపాధ్యాయుల వేతనములు పొందే విధంగా సహకరించగలరని పిఆర్టియు కామారెడ్డి జిల్లా శాఖ కామారెడ్డి జిల్లా డిటీవో కి వినతి పత్రాన్ని అందించిన సందర్భంగా డిటీవో స్పందించి ఒప్పుకోవడం జరిగిందని పి ఆర్ టీ యూ నాయకులు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే ముందే పారదర్శకంగా ట్రెజరీ ఐడి నంబర్స్ ని ఇప్పించిన డిటీవో కి మరియు వారి సిబ్బందికి పి ఆర్ టియు కామారెడ్డి సంఘ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్రఅసోసియేట్ అధ్య క్షులు మాణిక్యం,గోవర్ధన్,జిల్లాఅసోసియేట్ అధ్యక్షులు నర్సారెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంతోష్ కుమార్, శ్రీనివాస్, బసంత్ రాజ్, స్వామి పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ చేయాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన వరి పంటను రైస్ మిల్లర్లకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ సరిగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం రోజున సదాశివ నగర్ మండలం కుప్రియాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, వరి పంటను శుభ్రం చేసి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. ఎన్ని రోజుల క్రితం వరి పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారని రైతులను అడిగారు. వారం క్రితం తీసుకవచ్చుమని రైతులు తెలిపారు. ఇప్పటివరకు 1877.20 క్వింటాళ్ల వరి పంటను 54 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు, కొనుగోలు చేసిన దానిలో 45 మంది రైతుల వరి పంట 1652 క్వింటాల్లు రైస్ మిల్లులకు పంపడం జరిగి, ట్యాబ్ ఎంట్రీ చేసినట్లు సెంటర్ ఇన్చార్జి తెలిపారు. మిగతావి లోడింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ‘ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ కప్ గెలుచుకున్న విద్యార్థికి అభినందనలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ విద్యార్థి జాకీర్ సులేమాన్ పదవ తరగతి బుధవారం నాడు మోహినాబాద్ గ్రౌండ్, హైదరాబాద్ లో నిర్వహించి న క్రికెట్ టోర్నమెంట్ లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ 2024 కప్ ను గెలుచుకున్నట్లు కరస్పాండెంట్ జి. భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజేతకు అభినందనలు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనాలని, క్రీడలలో పాల్గొనడం వల్ల మానసిక ఎదుగుదలతో పాటు సోషల్ స్కిల్స్, ఓర్పు, ఏకాగ్రత కాంపిటేటివ్ స్పిరిట్ వంటివి పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి స్వరూప, జి రమాదేవి, కే.మహేశ్వరి, ఝాన్సీ, ప్రశాంతి, స్వాతి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తండ్రి లేని అమ్మాయి పెళ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత



హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఉప్పల శ్రీనివాస్ గుప్త గారి క్యాంపు కార్యాలయంలో కర్మన్ ఘాట్ కి చెందిన (వైశ్య సామాజిక వర్గం ) లేట్ బషెట్టి రాజు - రేణుక కుమార్తె శిరీష వివాహానికి పుస్తె, మెట్టెలు, చీర,గాజులు అందజేసిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త మరియు ఐవిఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆడపిల్లల వివాహానికి ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక మందికి పుస్తే మట్టలు అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భవాని తదితరులు పాల్గొన్నారు.



21-11-2024 గురువారం నాడు అయ్యప్ప ఆలయంలో 35 మండల పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ప్రతి సంవత్సరం నిర్వహించే మండల పూజలు అయ్యప్ప స్వాములుకు అన్న ప్రసాదం 60 రోజుల నుంచి ఉంచడం జరుగుతుంది. ఈరోజు ఉదయం గణపతి పూజ గణపతి హెూమం అష్టాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వామి అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షులు నస్కంటి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్ వర్కింగ్ అధ్యక్షులు రమేష్ అన్న ప్రసాద్ సేవాసమితి అధ్యక్షులు రాజేందర్ కార్యదర్శి బాస రవికుమార్ వీరమల్లి శ్రీనివాస్ గరిపల్లి శ్రీధర్ యాద అంజయ్య నక్క శ్రీనివాస్ వల్లబిశెట్టి భాస్కర్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## కోనోకార్పస్ చెట్లు తొలగించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు కోనోకార్పస్ చెట్లు తొలగించాలని వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గురువారం అనగా రోజున విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది డబ్ల్యూహెచ్ఓ సైతం ప్రపంచ వ్యాప్తంగా నిషేదించినప్పటికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కేసీఆర్ తెలంగాణ వ్యాప్తంగా హరితహారంలో భాగంగా ఈ విశవృక్షాలను పెట్టారని వీటి వలన కేబుల్ వ్యవస్థ నీటి ఊటలు మనిషికి జీవకోటి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వాడుతున్నాయని వెంటనే వేములవాడలో తొలగించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రంలో అజ్జ వేణు కెవి.అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రంకి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం సదాశివనగర్ మండలం కుప్రియాల్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం బాలింతతో మాట్లాడుతూ, ఆసుపత్రికి ఎందుకు వచ్చారు అని అడుగగా, వైద్య పరీక్షలకు రావడం జరిగిందని తెలిపారు. రోజుకు ఎంతమంది రోగులు వస్తున్నారు అని డాక్టర్ అప్మ ను అడుగగా, సుమారు 30 మంది రావడం జరుగుతున్నదని తెలిపారు. ఆశలు వారి పరిధిలో అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## తెలంగాణ కామారెడ్డి ఎమ్మెల్యే ఇంట్లో సమగ్ర సర్వే

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రముఖుల వివరాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి కుటుంబ వివరాలను సేకరించడం పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణు గోపాల్, ఎన్యుమరేటర్, తదితరులు పాల్గొన్నారు.

